# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 09, ఆగష్టు 2024 | 16 పేజీలు




2వ పేజీలో...

## ప్రాజెక్టు 'రీ డిజైన్' పేరుతో కోట్లు లూటీ చేసిన కేసీఆర్ ప్రభుత్వం

సీతారామ ప్రాజెక్టు పనుల పరిశీలన అనంతరం విలేకరులతో మంత్రి పొంగులేటి



# మూల వాసులపై.. ముప్పేట దాడి

**ఆదివాసీ సంప్రదాయాలకు సమాధి**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రభాతవార్త

మనందరికీ మూలవాసులుగా ఉన్న ఆదివాసీలు కనిపించని కుట్రల నడుమ క్రమేణా కనుమరుగై పోతున్నారు. వన్నె తరగని వనంలో విత్తనాలను వెదజల్లి అన్నం తినడం నేర్పిన ఆదివాసీలు ఇప్పుడు అనాధలుగా మిగిలి పోతున్నారు. సమిష్టి జీవన విధానానికి సజీవ సాక్ష్యంగా నిలిచిన ఈ అడవి బిడ్డలు నడమంత్రపు నాగరికులకు ఇప్పుడు పరాయి వారైపోయారు. సహజ సంపదలను కొల్లగొట్టే కొందరు.. వీరిని తరిమికొడుతున్నారు.



2 లో..

నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

- అభివృద్ధి పేరుతో అడవి బిడ్డలకు ఉరి
- టైగర్ జోన్ల నెపంతో తరిమేసే కుట్రలు
- పాలకులను వెక్కిరిస్తున్న రక్తహీనత మరణాలు
- కాగితాలకే పరిమితమవుతున్న పౌష్టికాహార పథకాలు
- ప్రభుత్వాల నిర్లక్ష్యం సాక్షిగా వాడిపోతున్న అడవి మల్లెలు

## అప్పారావుపేట ఫ్యాక్టరీలో
# అంతా రహస్యం?

- ట్రయల్‌రన్ ఫలితాలు వెల్లడించేందుకు నిరాకరణ
- ప్రతీ సమాచారాన్ని ఇస్తున్న ఫెడరేషన్ ఇక్కడ ఇలా ఎందుకో
- ఈ ప్రవర్తన అనుమానాలకు దారితీయదా



అశ్వారావుపేట-ప్రభాతవార్త

అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో మేనేజర్ కళ్యాణ్ ఒక కీలక సమాచారాన్ని బయటపెట్టడానికి వెనుకాడుతుండటం అనేక అనుమానాలకు దారితీస్తున్నది. ఈ ఏడాది మేనెల చివరి వారంలో ఇక్కడి యూనిట్లో రూ.62 కోట్ల రైతు కష్టంతో అమర్చిన "వర్టికల్ స్టెరిలైజర్" వగైరా మరికొన్ని అధునాతన ప్రాసెసింగ్ సిస్టంల పనితీరుపై 8 రోజుల 3వ పేజీలో...






# వైరాకు మహర్దశ

- అభివృద్ధి బాట పట్టించిన భట్టి విక్రమార్క
- నేడు వైరాలో రూ.72.42కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- స్వగ్రామం లక్ష్మీపురంలో చెక్‌డాం నిర్మాణానికి శంకుస్థాపన



3వ పేజీలో...

వైరా, ఆగస్టు 8, ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వైరా నియోజకవర్గ కేంద్రం అభివృద్ధిలో పరుగులు తీయనుంది. ఒక పక్క ఆగస్టు 15నాటికి గోదావరి జలాలను సీతారామ లింక్ కెనాల్




# మూలవాసులపై ముప్పేట దాడి

**(మొదటి పేజీ తరువాయి..)**

పొమ్మనలేక పొగబెట్టినట్లు అభివృద్ధి పేరుతో ఆదివాసీలను అడవికి దూరం చేస్తున్నారు. పౌష్టికాహారం లేక రక్తహీనతతో పిల్లలు పిట్టల్లా రాలిపోతుండటం.. ఏకోపాధ్యాయ బడులకే ఆదివాసీ పల్లెలను పరిమితం చేయడం. టైగర్‌జోన్ల పేర గూడేలను ఖాళీ చేపిస్తుండటం వెరసి ఆదివాసీలపై ముప్పేట జరుగుతున్న కుట్రలకు నిలువెత్తు నిదర్శనమవుతున్నాయి. ఇప్పపూల పరిమళాలుగా మన చుట్టూ అల్లుకుపోయిన ఈ మూలవాసులకు ముప్పును తెస్తున్నాయి.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆదివాలసీలు దేశ జనాభాలో 10 శాతం ఉన్న ఆదిమ తెగలుభారత దేశంలో అత్యంత వెనకబాటుగా ఉన్న వర్గం అత్యంత విలువైన సహజ వనులున్న ప్రాంతాల్లో నివసిస్తూ ఉన్నప్పటికీ పేదరికమే నేటికి వారి చిరునామాగా ఉంది. జీవన శైలి, సంస్కృతీ, హక్కులకు భంగం వాటిల్లకుండా విద్యా, వైద్యం, రవాణా, ఇతరమౌలిక వసతులను కల్పించాలన్న ఆదివాసుల ఆకాంక్షలు అరణ్యరోదనగానే మిగిలిపోతున్నాయి. ఆగస్టు 9 అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిపుత్రుల జీవన స్థితి గతులు గురించి వార్త కథనం.ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాలను దృష్ట్యా ఐక్య రాజ్యసమితి 170 దేశాల ప్రతినిధులతో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి అనేక ఆందోళన కరమైన విషయాలను వ్యక్తపరిచింది. సృష్టికి మూల యిన ఆదివాసీల అస్తిత్వం ప్రమాదంలో పడిందని ఇప్పటికే కొన్ని తెగలు అంతరించి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేసి 1982 ఆగస్టు 09న తీర్మానం చేశారు. 1994, 2004, 2014 కాలాన్ని ఆదివాసీ దశాబ్ద కాలంగా పేర్కొన్నారు.

అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దేశ మూల వాసులుగా చెప్పబడే ఆదిమ తెగల అభివృద్ధికి ఎటువంటి విధానాలు అవలంభిస్తున్నాయి అనేది తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. నిజానికి దేశం అధికార మార్పిడి జరిగిన తొలి నాళ్ళలో ఆదివాసీ ప్రాంతాల పాలనా, అభివృద్ధి కోసం రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఐదు, ఆరు షెడ్యూల్‌ను పొందు పరిచారు. అమాయకులు అయిన ఆదివాసీలను ఇతరుల దోపిడీ, దౌర్జన్యాల భారీన పడకుండా కాపాడి ఆర్ధికంగా, సామాజికంగా విద్యారంగా, రాజకీయంగా వారి సాధికారతకు బాటలు వేయడం సర్కార్ బాధ్యత అని సదరు షెడ్యూల్ చెప్తోంది.

**ఈ దేశ మూలవాసులు ఎవరు..?**

ప్రఖ్యాత ఉర్దూ కవి పిరాక్ ఘోరఖ్పురి ఇలా అన్నాడు. సింధూ నది దేశంలోకి లోకం నలుమూలల నుండి వలస వచ్చారు. అని, ఇది పదివేల ఏళ్ల క్రింతం జరిగిందని అన్నారు. అసలైన మూలవాసులు ఆదివాసీలు అని అన్నారు. అప్పటి వరకు ద్రావిడు లే ఈ దేశమూల వాసులు అనే అభిప్రాయం ఉండేది. కానీ ఎన్నో పరిశోధనల తర్వాత ద్రావిడ పూర్వ ఆదివాసీలే ఈ దేశ మూల వాసులు అని అందరు అంగీకరిస్తూ ఉన్నారు. ఇదే విషయం కేంబ్రిడ్జి హిస్టరీ ఆఫ్ ఇండియా వాల్యూమ్ – 1 పొందు పరిచ్చారు. ఆధునిక పరిశోధనల ఆధారంగా చూస్తే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయయూర్తి బిల్ తెగకు చెందిన నందా భాయి వర్సెస్ గిరిజనేతరుడికి మధ్య జరిగిన కేసులో నిజమైన భారత దేశ మూల వాసులు ఆదివాసీలను పేర్కొన్నారు.

**అన్యాక్రాంతం అవుతున్న ఆదివాసీల భూములు :**

ఎన్నో శతాబ్దాలుగా జల్ జంగిల్ జమిన్ నినాదంతో భూమి పైన, నీటిపైన, అడవిపైన హక్కులు ఆదివాసీలు కోరుతున్నారు. ఈ క్రమంలో బ్రిటీష్ ఇండియా ప్రభుత్వం 1917లో ఎన్‌టిర్ చట్టాన్నితీసుకొచ్చి ఏజెన్సీ ప్రాంతాలుగా ప్రకటించడం జరిగింది కానీ, అమలు చేయడంలో విఫలం అయ్యారు. స్వతంత్ర్య భారతదేశంలో 1959లో ఏజెన్సీ భూ బదలాయింప నిరోధక చట్టం తెచ్చి దాని అమలు చేయకపోవడంతో శ్రీకాకుళంలో ఆదివాసీలు అలుపెరగని పోరాటం చేసి ఆరువేల మంది ఆదివాసీలు చనిపోయారు. దీనితో ఇందిరమ్మ కేంద్ర ప్రభుత్వం దిగొచ్చి సవరణలతో కూడిన 1/70 చట్టాన్ని తీసుకు వచ్చి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చారు. ఆదివాసీల పోరాటాల ఫలితంగా చట్టాలు చేసిన పాలకులు వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీనితో గిరిజనుల భూములన్నీ వలస గిరిజనేతరుల వశం అవుతున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 7 లక్షల యాభైవేల ఎకరాల గిరిజనుల భూములు గిరిజనేతరుల సొంతం అయినట్టు గిర్గ్లాని కమిషన్ నివేదిక తెలిపింది. కానీ దీన్ని అడ్డుకట్ట వేయడానికి పాలకులు ఎటువంటి ప్రయతనంన చేయలేదు. ఆదివాసీల భూ సమస్య ఈ దేశపు కుల సమస్య అంతటి ప్రాచీన సమస్య, పాలకులు చట్టాన్ని అమలు చేయుటకు చేసిన కృషి కంటే కూడా చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి జరిగిన ప్రయత్నమే అధికం. 1970 తర్వాత షెడ్యూల్ ఏరియాలో ఎటువంటి భూ క్రయ విక్రయాలు జరుపకూడదు అని చెప్పన్నప్పటికీ నేటికీ అవి యదేచ్ఛగా కొనసాగుతూనే ఉన్నాయి. సర్వోన్నత న్యాయస్థానం గిరిజన ప్రాంత భూములు పరిరక్షణకు ప్రభుత్వాలు కఠినమైన చర్యలు చేపట్టాలని చెప్పిన ప్రభుత్వాలు పెడ చెవిన పెడుతున్నాయి. ఇదే కొనగాగితే ఆదివాసీల్లో తిరుగుబాటు తప్పదని ఆదివాసీ సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

**అభివృద్ధి పేరుతో ఆదివాసీల సమాధి..**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి ముసుగులో అడవి బిడ్డలను అంతం చేస్తున్నారు. దేశం అభివృద్ధి చెందాలి అంటే ఈ ఈదేశపు మూల వాసులను బలిపెట్టక తప్పదు అనే విధంగా వ్యవహరిస్తూ ఉన్నాయి. పోలవరం ప్రాజెక్టు కట్టడానికి రెండు లక్షల మంది ఆదివాసీలను జల సమాధి చేశారు. శ్రీ శైలం అడవుల్లో వున్న విలువైన యూరేనియం వెలికితీయడానికి అక్కడున్న అమాయకపు చెంచులను అడవుల నుండి వెళ్లగొట్టడానికి కుటిల ప్రయత్నాలు చేస్తున్నారు. టైగర్ జోన్ల పేరుతో ఆదివాసీలను అడువులకు దూరం చేస్తున్నారు. ఇలాంటి సంఘటలు అనేకం ఆదివాసుల పైన నిత్యకృత్యం అవుతున్నాయి.

**నీరు కారుతున్న ఐటీడీఏల లక్ష్యం ...**

గిరిజనుల సమగ్ర అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రత్యేకంగా ఐటీడీఏలను 1975 లో స్థాపించారు. కానీ నేడు వాటి లక్ష్యం నీరుగారుతోంది. ప్రభుత్వాలు సమగ్ర గిరిజనాభివృద్ధి స్వతంత్ర సంస్థలను ఉద్దేశపూర్వకంగానే నిర్వీర్యం చేస్తున్నారు. సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేన్ విధానం రాజకీయ పార్టీల జోక్యంతో నిరుపయోగంగా మారింది. ఏర్పాడి నాలుగు దశాబ్దాలు అయిన ఆదివాసీల్లో ఎటువంటి మార్పు తీసుకు రాలేకపోయినాయి.

**గిరిపుత్రులకు దక్కని విద్యావైద్యం ...**

దేశానికి స్వతంత్ర వచ్చి 77 ఏళ్ళు గడుస్తున్న నేటికి గిరిపుత్రులకు సరైన విద్యా వైద్యం అందడం లేదనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఇప్పటికి గిరిజన గ్రామాల్లో పాఠశాలలు లేవు. ఏకోపాధ్యాయ పాఠశాలలే అనేకం దర్శనం ఇస్తాయి. ఇలాంటి పరిస్థితిల్లో నాణ్యమైన ఆంగ్ల విద్య ఎప్పటికి అడవి బిడ్డలకు అందని ద్రాక్షానే మిగిలిపోతోంది. వైద్యం అందక అధిక మరణాలు సంభించేది ఆదివాసీ సమాజంలోనే ఎక్కువ కనబడుతోంది. ప్రతియేటా మలేరియా భారిన పడి వేలాది మంది ఆదివాసీలు అకాల మరణం చెందున్నారు. పోషకాహార లోపం కారణంగా రక్త హీనతతో మాతా శిశు మరణాల రేటు ఎక్కువగా వెయ్యికి 33 మంది చనిపోతున్నారు. వందలాది గ్రామాలు బాహ్య ప్రపంచానికి దూరంగా విష జ్వరాల భారిన పడి చనిపోతున్న పట్టించుకోవకపోడం సంక్షేమ ప్రభుత్వాల ఉద్దేశాన్నిదెబ్బతీస్తోంది. ఏ చట్టం అయిన పూర్తి స్థాయిలో అమలు కావాలి అంటే వాటికి సమాజ సామాజిక అంగీకారం కావాలని బిఆర్ అంబేద్కర్ చెప్పారు. ఏ హక్కునైనా వ్యతిరేకంచడలుచుకుంటే దానిని నేరుగా వ్యతిరేఖించడం ఒక పద్దతి అయితే దాని దుర్వినియోగం గురించి చర్చ పెట్టడం రెండవ పద్దతి, మొదటిది నైతికంగా సాత్యం కానప్పుడు రెండవ మార్గాన్ని ఎంచుకుంటారు. ఇలాంటి కారణాల కారణంగానే ఈ దేశ మూల వాసులు చట్టాలు అమలుకు నోచుకోవడం లేదు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అయినా ఈ దేశ పాలకులు మూల వాసులు అయిన ఆదివాసీల సర్వతో ముఖాభివృద్ధికి సరైన విధానాలను రూపొందిస్తారని ప్రజాస్వామిక వాదులు ప్రగతి కాముకులు, మేధావులు ఆశిస్తున్నారు.

---

# ప్రాజెక్టు "రీ డిజైన్ " పేరుతో కోట్లు లూటీ చేసిన కేసీఆర్ ప్రభుత్వం

**రీడిజైన్ పేరుతో రూ. 18500 కోట్లతో టెండర్లు వేసిన ప్రభుత్వం**

**రూ. 8 వేల కోట్లు ఖర్చు చేసిన గత ప్రభుత్వం**

**ప్రాజెక్టు పేరుతో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసిన పాలకులు**

**సీతారామ ప్రాజెక్టు పనుల పరిశీలన అనంతరం విలేకరులతో మంత్రి పొంగులేటి**

**సత్తుపల్లి, ఆగస్టు 08, ప్రభాతవార్త:**

ఉమ్మడి ఖమ్మం జిల్లా దుమ్ముగూడెం వద్ద ఏర్పాటు చేసిన సీతారామ ప్రాజెక్టు రీ డిజైన్ పేరుతో రూ.18500 కోట్లు అంచనా వేసి రూ.8 వేల కోట్లు ఖర్చు చేసి పేదల సొమ్మును గత కేసీఆర్ ప్రభుత్వం కోట్లు లూటీ చేసిందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గత పాలకుల తీరుపై ధ్వజమెత్తారు.

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నాడు స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాజీవ్ ఇందిరా సాగర్ ప్రాజెక్టు పేరుతో ఈ ప్రాజెక్టు రూ.2,400 కోట్లతో నిర్మించడానికి ఆనాడు అంచనా వేశారని, ఈ ప్రాజెక్టు ద్వారా 3 లక్షల 75 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించాలని ఆనాడు ఈ ప్రాజెక్టు నిర్మాణానికి తలపెట్టడం జరిగింది. సీతారామ ప్రాజెక్టు రీ డిజైన్ పేరుతో కేసీఆర్ ప్రభుత్వం అంచనా వ్యయం రూ. 18500 కోట్లు వేసి రూ. 8 వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరానికి కూడా సాగు నీరు ఇవ్వలేని మంత్రి పొంగులేటి ఆరోపించారు. ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మండలం యాతాలకుంట వద్ద రూ. 58 కోట్లు అంచనా వ్యయంతో 1780 మీటర్ల దూరం నిర్మిస్తున్నటువంటి టన్నెల్ పనుల తీరును మంత్రి పొంగులేటి గురువారం పరిశీలించారు. అనంతరం టన్నెల్ సమీపంలో ఏర్పాటు చేసిన



విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టు పేరుతో కోట్లాది రూపాయలు పేదల సొమ్మును తినేసి ఏ లక్ష్యం కోసమైతే ప్రాజెక్టు నిర్మిస్తున్నారో ఆ లక్ష్యం నీరుగారిపోయిందని ఆయన అన్నారు. గోదావరి జలాల ద్వారా ఈ ప్రాంత రైతాంగానికి సాగు నీరు అందించాలని కన్న పేద వాడి కలలు గత పదేళ్ల కాలంలో నాటి ప్రభుత్వం కలగానే మిగిల్చిందని మంత్రి పొంగులేటి అన్నారు. ప్రాజెక్టు పేరుతో కోట్ల రూపాయాలు లూటి చేశారని, గత పదేళ్లలో ఈ ప్రాజెక్టు పైపులు స్క్రాప్ చేశారని, తాము అలా కాదని, ఇది పేదవాడి ప్రభుత్వం ,ఇందిరమ్మ రాజ్యాంలో పేదలకు న్యాయం జరగాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి అన్నారు.

15న సీఎంచే సీతారామ ప్రాజెక్టు ప్రారంభం : మంత్రి పొంగులేటి

ఈనెల 15వ తేదీన ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగానికి సాగునీరు అందించాలని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సీతారామ ప్రాజెక్టును రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిచే ఆగస్టు 15న ప్రారంభించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రూ. 92 కోట్లు ఖర్చుతో 9.6 కి.మీటర్ల పొడవున ఎన్కూరు వద్ద నుండి వైరా రిజర్వాయర్ వరకు నిర్మించిన లింక్ కెనాల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే సీతారామ ప్రాజెక్టుకు నిర్మించిన పంప్ హౌస్ నుండి సాగునీరు విడుదల చేయనున్నారు. ఈ నీరు వైరా రిజర్వాయర్ నుండి లంకా సాగర్ లింక్ ద్వారా 1 లక్షా 75 వేల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కలనుందని మంత్రి పొంగులేటి అన్నారు. పైన తెలిపిన ఎన్కూర్ లింక్ కెనాల్‌కు రాష్ట్ర కేబినేట్ సైతం ఆమోదించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వం 7.19 లక్షల కోట్లు అప్పు ఒప్పజెప్పిందని, నేడు రూ. 6 వేలు కోట్లు వివిధ అప్పుల కింద కడుతున్నామని ఆయన అన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఆగకుండా రైతును రాజును చేయాలనే దృక్పథంతో రూ. 31 వేల కోట్లతో రైతులకు రుణమాఫీ చేశామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి అ న్నారు.చిత్తశుద్ధి , నిబద్ధతతో పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని, ఎన్నికల్లో ఆరు గ్యారెంటీ హామీల్లో భాగంగా ప్రభుత్వానికి భారమైనప్పటికీ 100 రోజుల్లో ఐదు గ్యారెంటీలు అమలు చేశామని ఆనందించాల్సిన ప్రతిపక్షం అవహేళన చేస్తుందని ఆయన మండి పడ్డారు. అర్హులైనటువంటి వారందరికీ త్వరలో రేషన్ కార్డులు మరియు ఆసరా పింఛన్లు త్వరలో ఇవ్వనున్నట్లు తెలిపారు. పేదల కష్టాలను దృష్టిలో పెట్టుకొని ఈ నెలాఖరులోగా 4.50 లక్షల ఇళ్ళ పేదలకు అందించనున్నామని మంత్రి పొంగులేటి అన్నారు. కాంగ్రెస్ వస్తే ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని ఆనాడు చెప్పడం జరిగిందని, ఆ ధరణిలో సామాన్యులు పడ్డ బాధలు తీరుస్తామని, మేథావులు, ప్రజల అభిప్రాయాల మేరకు దేశానికి మోడల్ రెవెన్యూ వ్యవస్థను తీసుకొస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి అన్నారు. రాష్ట్రంలో ఎల్.ఆర్ఎస్ కింద 25 దరఖాస్తులు వచ్చాయని 3 నెలల్లో వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని, ప్రభుత్వ భూములు కాని వాటిని ఈ పథకం కింద ఇచ్చిన మాట ప్రకారంవాటికి న్యాయం చేస్తామని ఆయన అన్నారు. జూలై నెలలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిండి సర్‌ప్లస్ అవుతుందని, ఈ నీటిని చూసి ప్రధాన ప్రతి పక్షం కుల్లిపోతుందని అన్నారు. ప్రభుత్వం వచ్చాక తొలిసారిగా ఖరీఫ్ పంటను రైతులు సాగు చేస్తున్నారని, పంటలు వేయకుండా రైతులు ఆత్మహత్యాలు చేసుకుంటున్నారిన అసెంబ్లీలో ప్రధాన ప్రతి పక్షం మాపై బురదజల్లుతుందని రైతు ఆత్మహత్యలు ఆప్రభుత్వ హయాంలోనే జరిగాయని ఈ సందర్భంగా పొంగులేటి గుర్తు చేశారు. అసెంబ్లీలో ఇటీవల జాబ్ మేళాను ప్రకటించడం జరిగిందని, కేంద్రం ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రం ఊసెత్తలేదని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై మంత్రి పొంగులేటి ఆవేధన వ్యక్తం చేశారు. ప్రజల తీర్పును ప్రతి పక్షం గౌరవించాలని లేని పక్షంలో ప్రధాన ప్రతిపక్ష హోదా కూడా ఉండదని ఈ సందర్భంగా మంత్రిపొంగులేటి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజ్మిల్‌ఖాన్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఇరిగేషన్‌శాఖ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, సీతారామ ప్రాజెక్టు ఎస్సీ శ్రీనివాసరెడ్డి, ఈఈ సురేష్ కుమార్, డీఈ చంద్రశేఖర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్, కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు, సిఐ కిరణ్, సీతారామ ప్రాజెక్టు అధికారులు, అనధికారులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# వైరాకు మహర్దశ..

## అభివృద్ధి బాట పట్టించిన భట్టి విక్రమార్క

### నేడు వైరాలో రూ.72.42కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### స్వగ్రామం లక్ష్మీపురంలో చెక్‌డాం నిర్మాణానికి శంకుస్థాపన

వైరా, ఆగస్టు 8, ప్రభాతవార్త:

ఖమ్మంజిల్లాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వైరా నియోజకవర్గ కేంద్రం అభివృద్ధిలో పరుగులు తీయనుంది. ఒక పక్క ఆగస్టు 15నాటికి గోదావరి జలాలను సీతారామ లింక్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్లు నింపి కార్యక్రమానికి శ్రీకారం చుడుతుండగా నేడు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వైరాలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభకు వైరాలో సకల ఏర్పాట్లు ఒక పక్క జరుగుతుండగానే, నేడు డిప్యూటీ సీఎం పర్యటన వైరాతో పాటు ఆయన స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురంలో కొనసాగనుంది.

ఉప ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత వైరాలో పర్యటించిన భట్టి విక్రమార్క నియోజకవర్గం అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ కోరిన విధంగా అధికారులతో ప్రణాళికలను తయారు చేయించారు. వైరా నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలనే ప్రభుత్వ ఎజెండాగా తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు శ్రీకారం చుట్టారు. వైరా నియోజకవర్గ రైతుల సమస్య పరిష్కారానికి సాగునీరు అందించి బీడు భూములను సస్యశ్యామలం చేయడానికి సీతారామ ప్రాజెక్టు నుంచి రాజీవ్ సాగర్ లింకు కెనాల్ ద్వారా వైరాకు నీళ్లు తీసుకువచ్చే కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. ఆగస్టు 15న రాజీవ్ సాగర్ కెనాల్‌ను ప్రారంభించే లక్ష్యంగా యుద్ధ ప్రాతిపదికన కెనాల్ తవ్వకాల పనులు సాగుతున్నాయి. వైరా నియోజకవర్గ ప్రజల రైతుల తాగు, సాగునీటి అవసరాలు రాజీవ్



కెనాల్ ద్వారా తీర్చుతున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నియోజకవర్గ ప్రజల వైద్యంపై దృష్టి సారించారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలుగా మార్చడానికి నిర్ణయం తీసుకొని ఈ బడ్జెట్‌లో నిధులను సైతం కేటాయించారు. అలాగే వైరా మున్సిపాలిటీలో ప్రజలకు శాశ్వతంగా తాగునీటి సమస్యను పరిష్కరించడానికి అమృత్ 2.0 పథకం తీసు కొచ్చారు. అదే విధంగా ఉప ముఖ్యమంత్రి స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురం గ్రామ అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. ఎంతో ప్రాశస్త్యం చరిత్ర కలిగిన శ్రీరామలింగేశ్వర ఆలయం అభివృద్ధి గ్రామంలో భూగర్భ జలాలు పెరగడానికి చెక్‌డ్యామ్ నిర్మాణం, వైరా రివర్ ఆధునీకరణలో భాగంగా రిటైనింగ్ వాల్ నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

**- వైరాలో డిప్యూటీ సీఎం పర్యటన సాగుతంది ఇలా....**

శుక్రవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉదయం 7.30గంటలకు హైద్రాబాద్ ప్రజాభవన్ నుంచి రోడ్డు మార్గం గుండా బయలుదేరుతారు. ఉదయం 11.00గంటలకు వైరా నియోజకవర్గ కేంద్రానికి చేరుకుంటారు. ఆయనకు స్థానిక శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఉదయం 11.10 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12.30నిమిషాల వరకు వైరా మున్సిపాలిటీలో అమృత్ 2.0 పథకంలో భాగంగా రూ.26.87 కోట్లతో మంచినీటి సరఫరా పథకానికి శంకుస్థాపన చేస్తారు. అదే విధంగా వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన అనంతరం మధ్యాహ్నం 1.00గంటకు ఉప ముఖ్యమంత్రి స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురంకు చేరుకుంటారు. గ్రామంలోని శివాలయానికి సంబంధించి 65లక్షల రూపాయలతో స్నానాల ఘాట్, 4కోట్ల 20లక్షల రూపాయలతో చెక్‌డ్యామ్ నిర్మాణం, 7కోట్ల 70లక్షల రూపాయలతో రిటైనింగ్ వాల్, వైరా రివర్ ఆధునీకరణలో భాగంగా 33కోట్ల రూపాయలతో నిర్మాణం చేయనున్న రిటైనింగ్ వాల్ పనులకు శంకుస్థాపన చేస్తారు.

# పోలీసుల ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోయిన ఇద్దరు మావోయిస్టులు

### ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 8 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర మావోయిస్టు పార్టీ శబరి ఏరియా సభ్యుడైన చర్ల మండలం కిష్టారంపాడుకు చెందిన వెట్టి లక్ష్మయ్య అలియాస్ కల్లు, ఛత్తీస్ రాష్ట్ర మావోయిస్టు పార్టీ గొల్లపల్లి ఎల్‌వోఎస్ సభ్యుడైన మల్లం దేవ జిల్లా పోలీసులు, 141, 81 బెటాలియన్, సీఆర్‌పీఎఫ్ అధికారుల ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోవడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం జిల్లా



ఎస్పీ రోహిత్‌రాజు వివరాలు వెల్లడించారు. లక్ష్మయ్య 2021 సంవత్సరంలో మావోయిస్టు పార్టీకి చెందిన వెట్టి దేవ అలియాస్ బాలు అనే చర్ల శబరి ఏరియా మిలీషియా కమాండర్ వద్ద మిలీషియా సభ్యుడిగా చేరాడు. మిలీషియా సభ్యుడిగా ఉంటూ మావోయిస్టు పార్టీకి నిత్యావసర వస్తువులు, పార్టీ ఆదేశించిన పనులను చేస్తూ పార్టీలో సభ్యుడిగా ఉన్నాడు. మల్లం దేవ 2007 సంవత్సరం నుంచి 2015 వరకు మావోయిస్టు పార్టీకి చెందిన బాలల సంఘంలో పనిచేశాడు. 2015 సంవత్సరంలో మడకం ఉంగల్ అనే గొల్లపల్లి ఎల్‌వోఎస్ మిలీషియా కమాండర్ వద్ద సభ్యుడిగా చేరి 2017లో మిలీషియా కమాండర్‌గా ప్రమోషన్ పొందాడు. 2020లో దళ సభ్యుడిగా పదోన్నతి పొంది ఇప్పటి వరకు గొల్లపల్లి ఎల్‌వోఎస్‌లో దళ సభ్యుడిగా పనిచేశాడు. గత కొంత కాలంగా నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ ఆదివాసీ ప్రజలలో ఆదరణ, నమ్మకం కోల్పోయి దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. తమ స్వార్థ ప్రయోజనాల కోసం బలవంతపు వసూళ్లే లక్ష్యంగా పనిచేస్తూ ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే దళ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారా కానీ, స్వయంగా కానీ తమ దగ్గరలోని పోలీస్ స్టేషన్‌లో లేదా జిల్లా ఉన్నతాధికారులను కానీ సంప్రదించాలని విజ్ఞప్తి చేస్తున్నామని, లొంగిపోయే దళ సభ్యులకు జీవనోపాధి, పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరపున అందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించాడనికి జిల్లా పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని అన్నారు.

# 169 మందికి సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేసిన మంత్రి పొంగులేటి

### పేదల ఆరోగ్య భద్రతే లక్ష్యమని వెల్లడి

### సాయిగణేష్‌నగర్‌లో తీజ్ సంబరాల్లో పాల్గొన్న శ్రీనన్న

ఖమ్మం రూరల్, ఆగస్టు 8, ప్రభాతవార్త:

అనారోగ్య సమస్యలతో ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటల్లో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదవారికి ఆర్థిక తోడ్పాటు నిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి



పొంగులేటి శ్రీనివాసరెడ్డి పంపిణీ చేశారు. గురువారం ఖమ్మం రూరల్ మండలానికి సంబంధించి 169 మది లబ్దిదారులకు రామ్‌లీలా ఫంక్షన్‌హాల్లో రూ.50లక్షల విలువ చేసే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ పేదల ఆరోగ్య భద్రతే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అందుకోసమే ఆరోగ్యశ్రీని విజయవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం పేదల ఆరోగ్యాన్ని పట్టించుకోలేదని, గతంలో సీఎం రిలీఫ్ ఫండ్ కు నిధుల విడుదల చేయకుండా బిఆర్‌ఎస్ సర్కారు తాత్సారం చేసిందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అలా ఇబ్బంది పడొద్దనే ఉద్దేశ్యంతో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లకు కూడా నిధులు మంజూరు చేసి చెక్కులను అందజేస్తున్నామని అన్నారు.

**తీజ్ జోష్...**

స్థానిక సాయిగణేష్‌నగర్‌లో గురువారం రాత్రి నిర్వహించిన బంజారాల తీజ్ వేడుకలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. కాసేపు వారితో కలిసి సాంప్రదాయబద్దంగా కోలాటమాడి అందరిలో జోష్ నింపారు. బంజారాల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, నాయకులు రామ్మూర్తి నాయక్, భుజంగరెడ్డి, వీరారెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, రవి, తిప్పిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, జీవన్ రెడ్డి పాల్గొన్నారు.




# అప్పారావుపేట ఫ్యాక్టరీలో అంతా రహస్యం ?

(మొదటి పేజీ తరువాయి..)

ట్రయల్‌రన్ నిర్వహించారు. ఆయిల్‌ఫెడ్ పరిభాషలో అది "కమీషనింగ్". ఇన్నికోట్లు పెట్టి హంగు చేసినప్పుడు దాని ఫలితాలపై సహజంగానే అందరిలో ఆసక్తి ఉంటుంది కదా. పాత విధానానికీ దీనికీ మధ్య తేడాలు ఏంటని గమనిస్తారు. కేవలం అదే ఉద్దేశ్యంతో ప్రభాతవార్త "25.06.2024" తేదీన అప్పారావుపేట ఫ్యాక్టరీ మేనేజర్ కళ్యాణ్‌కి సమాచార హక్కు చట్టం ద్వారా ఈ ట్రయల్‌కి సంబంధించిన కీలక సమాచార నిమిత్తం దరఖాస్తు చేయడం జరిగింది. అందులోని అంశాలిలా ఉన్నాయి. 1.వర్టికల్ స్టెరిలైజర్ ట్రయల్ రన్‌లో ప్రతీ రోజూ (ఆ 8 రోజుల్లో) ఎన్ని టన్నుల ఎఫ్‌ఎఫ్‌బి ప్రాసెస్ చేశారు..ఎంత రికవరీ వచ్చింది..సిపిఒని ల్యాబ్‌లో పరీక్షించగా అందులో తేలిన "ఎఫ్‌ఎఫ్‌ఎ" శాతమెంత ? 2. ఎంతఈ ప్లాంట్ ద్వారా సమీకరించిన డిమక్ రోజుకు ఎన్ని టన్నులు ? దీన్ని మార్కెటింగ్ చేస్తున్నారా ? చేస్తే ఆ అమ్మకాల ద్వారా ఇప్పటిదాకా ఫెడరేషన్‌కి వచ్చిన ఆదాయమెంత ? 3. డిమక్కు నుంచి కూడా "సిపిఒ" ని గరిష్ఠంగా 5శాతం తీయచ్చని డిపిఆర్‌లో చేప్పారు కదా.,మరి దీన్నుంచి అది సాధ్యమవుతున్నదా లేదా ? ఇది మేము సహ చట్టం ద్వారా ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని అడిగింది. ఇందులో దాచడానికి ఏముందో తెలియడం లేదు. ఎలాంటి సమాచారం కోరినా (ఈచట్టం ద్వారా) హైద్రాబాద్ హెడ్డాఫీస్ వాళ్ళు విధిగా సమాచారం అందివడం ఆనవాయితీ. అక్కడ ఇంతవరకూ ఎప్పుడూ ఆలస్యం చేయలేదు. కానీ అప్పారావుపేట ఫ్యాక్టరీ వాళ్ళు మాత్రం మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఈ సమాచారం ఇవ్వాలని ఎన్నిమార్లు విజ్ఞప్తి చేసినా సమాధానం ఉండటంలేదు. దీంతో లేనిపోని అనుమానాలకు వీళ్ళే ఆస్కారం కల్పిస్తున్నారు. "అవగాహనతో వార్తలు రాయాలంటూ" రాష్ట్ర వ్యవసాయ శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆమధ్య ఉద్బోధ చేశారు. ఆ అవగాహన లేని పత్రిక లేవో ఆయన వెల్లడించలేదు అది వేరే విషయం. మరి అమాత్యుల ఆకాంక్ష మేరకు అవగాహన పెంపొందించుకోవాలంటే..ఇలా సమాచారాన్ని తొక్కిపెట్టేస్తే ఎలా కళ్యాణ్ గారు..? తెలంగాణా నూనెగింజల సమాఖ్య ఎవరో కొందరు శ్రీమంతుల జేబు సంస్థ కాదు కళ్యాణ్‌గారు. ఇది పబ్లిక్ రంగ సంస్థ. పామాయిల్ పండించే ప్రతీ రైతుకీ ఇందులో భాగస్వామ్యం ఉన్నది. అంతే కాదు జాతీయ సమాచార హక్కు చట్టం నుంచి మీకు మినహాయింపు లేదు. ఏదో ఒక స్థాయిలో సమాచారాన్ని నొక్కేస్తే ఆగడానికి "అప్పీళ్ళు..న్యాయపోరాటాలు" ఉండనే ఉంటాయి. ప్రజాప్రతినిధులెవరైనాతో ఏదేదో చెప్పిచ్చేస్తే తలలూ పేసి తందానా తానా పాడేవాళ్ళు ఇక్కడెవరూ ఉండరనే విషయాన్ని సంయ మనంతో గ్రహిస్తే మంచిది. కొన్ని కలెక్షన్ సెంటర్ల ఎరైవల్స్ వ్యవహారంపై సమస్త ఆధారాలతో ఆసక్తికర కథనాలను అందించడం జరుగుతుంది.

# లక్ష్మీపురం నివాసి కృష్ణ కు ఘననివాళి

క్రైమ్ ఖమ్మం ఆగష్టు 08, ప్రభాతవార్త :



ఖమ్మం జిల్లా ప్రగతిశీల యువజన సంఘం అధ్యక్షులు జాటోత్ ప్రేమ్‌సింగ్ ఆధ్వర్యంలో గురువారం లక్ష్మీపురం నివాసి గుగులోత్ కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఇటీవల మృతి చెం దిన కృష్ణ కుటుంబాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ యంయల్ మాస్‌లైన్ ఖమ్మం డివిజన్ నాయకులు కేళోత్ పాపారావు, ధారావత్ లక్ష్మణ్, రాంక్యాతండా నాయకులు కేళోత్ మోహన్, ధారావత్ సేవాలాల్, గుగులోత్ శ్రీను, ధారావత్ వస్రాం, ధర్మా, కె.దేవా, ధారావత్ వెంకట్రాం, ధరావత్ బాబు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు బావిలో పడి యువకుడు మృతి...

ముదిగొండ ఆగష్టు 08, ప్రభాతవార్త :

మండల పరిధిలోని ముత్తారంలో గ్రామానికి చెందిన మామిడి సాయి(22) అనే యువకుడు గురువారం ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. సమీపంలోని వరి పొలాలలో నాట్లు వేస్తుండగా నారు కట్టలు మోయడానికి వెళ్లాడు. అనంతరం పక్కనే ఉన్న వాగులో కాళ్ళు కడుగడానికి వెళ్లి కాలుజారి పడటంతో వాగుతో కలిసి ఉన్న బావిలో మునిగిపోయాడు. మృతుడికి ఈత రాకపోవడంతో పక్కనే ఉన్న స్థానికులు గమనించి వెంటనే బావిలోకి దూకి సాయిని బయటకు తీయగా ఊపిరి ఆడక మృతిచెందాడు. కళ్ళ ముందే చేతికి వచ్చిన కొడుకు మృతి చెందడంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.




# మనోహరంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి



సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్ట కాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామ చంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించి పోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో భద్రాద్రి క్రీడాకారిణికి బంగారు పతకం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



హైద్రాబాద్‌లో నిర్వహించిన అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో భద్రాద్రి జిల్లా నుంచి 10 మంది క్రీడాకారులు ఎంపిక అవ్వగా ఆరుగురు పతకాలు సాధించారని అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే.మహిధర్ తెలిపారు. హైద్రాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో బుధవారం జరిగిన పోటీల్లో జిల్లాకు మూడు బంగారు, రెండు రజిత, ఒక కాంస్య పతకం దక్కాయని వెల్లడించారు. ఇందులో భద్రాచలంకు చెందిన ఎస్కే అఫ్రీన్, శ్రీతేజలు జావెలిన్ త్రోలో బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహిధర్ కోచ్ జన్ను గిరిప్రసాద్ అభినందనలు తెలిపారు.

## బస్ బుకింగ్ చేసుకునే వారికి 10 శాతం రాయితీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



శ్రావణమాసం సందర్భంగా సెప్టెంబర్ 03 వరకు వివాహాది శుభకార్యాలకు, విహారయాత్రలకు బస్ బుకింగ్ చేసుకునే వారికి 10 శాతం రాయితీ వర్తిస్తుందని భద్రాచలం డిపో మేనేజర్ తిరుపతి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మరిన్ని వివరాలకు అసిస్టెంట్ మేనేజర్ గౌతమి 93477 97952 , స్టేషన్ మేనేజర్ నాగేశ్వరరావు 73828 56625 ఫోన్ నెంబర్‌లను సంప్రదించాలని కోరారు.

## అనారోగ్యానికి గురైన వ్యక్తికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ తాత మధు సిఫార్సు మేరకు భద్రాచలం పట్టణంలో ఆదర్శనగర్ కాలనీకు చెందిన గుండెపూడి శ్రీనివాసరావుకు గతంలో బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైంది. కాగా గురువారం బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానె రామకృష్ణల చేతులమీదుగా రూ.27వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు అకోజు సునీల్‌కుమార్, చిట్టిమల్ల అనిల్, తూటిక ప్రకాష్ పాల్గొన్నారు.

## శ్రీదత్తశేషసాయిబాబా వారి మందిరంలో ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీదత్తశేషసాయిబాబా మందిరంలో బాబా వారికి గురువారం ప్రత్యేక పూజలునిర్వహించారు. ఈ సందర్భంగా సుప్రభాత సేవ, అనంతరం స్వామి వారికి అభిషేకములు, నూతన వస్త్రాలంకరణ, కాగడ హారతి, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు బాబా వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడు వీ.టీ.వీ.రమణరావు, కమిటీ సభ్యులు కెల్లా శేఖర్, కెల్లా ప్రకాష్, బైరెడ్డి జయవెంకటరమణ, శ్రీరాములు, వేణు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ దినోత్సవం సందర్భంగా భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు

**-ఆదివాసీ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నేడు లక్ష్మీనగరంలో భారీ ర్యాలీ**

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివాసీ సంఘాల ఐక్యకార్యాచరణ వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు గ్రామం వద్ద భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. గత వారం రోజులుగా ఐక్యకార్యాచరణ కమిటీ ఆదివాసీ దినోత్సవ వేడుకలను భారీ ఎత్తున నిర్వహించాలని అందుకు ఆదివాసీలంతా లక్ష్మీనగరం, ములకపాడు తరలి రావాలని ప్రచారాన్ని నిర్వహించారు. ఈ భారీ బహిరంగ సభకు భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు, వివిధ పార్టీల్లో ఉన్న పలువురు ఆదివాసీ నాయకులను, వివిధ పార్టీల నాయకులను, పలువురు అధికారులను ఇప్పటికే ఆహ్వానించారు. దుమ్ముగూడెం పీహెచ్‌సీ ప్రక్కనే ఉన్న క్రీడామైదానంలో బహిరంగ సభను నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో లక్ష్మీనగరం గ్రామం నుంచి ములకపాడు వరకు భారీ ర్యాలీ నిర్వహించేందుకు ఆదివాసీ సాంస్కృతి, సాంప్రదాయాలు, నృత్యాలతో ఈ ర్యాలీ నిర్వహించి అనంతరం సభను నిర్వహించాలని ఆదివాసీ నాయకులు నిర్ణయించారు. మండలంలోని భారీ సంఖ్యలో ఆదివాసీలు హాజరవుతారని ఆ నాయకులు అంచనా వేస్తున్నారు. ఆదివాసీ ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు కొమరం దామోదర్‌రావు, కుంజా శ్రీనివాసరావు, ముర్రం వీరభద్రం, సోమం కామరాజు, సోందె మల్లుదొర, సరియం కోటేశ్వరరావు, సోడి చంటిబాబు, తెల్లం హరికృష్ణ, కుర్సం రవి, తదితర కమిటీ నాయకులు ర్యాలీ, బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## మానవత్వం చాటుకున్న రామాంజీ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

సారపాక నుంచి నాగినేనిప్రోలు రెడ్డిపాలెం వరకు రాష్ట్రీయ రహదారిపై ఉన్న గుంతలను నాగినేనిప్రోలు గ్రామానికి చెందిన మండవ రామాంజి సొంత ట్రాక్టర్‌తో గ్రావెన్‌ను తీసుకొచ్చి రహదారిపై ఉన్న గుంతలను పూడ్చి మానవత్వం చాటుకున్నారు. ఇటీవల కురిసన వర్షాలకు వరదలకు రాష్ట్రీయ రహదారి ప్రమాదకరమైన గుంతగా ఏర్పడడంతో ఆర్ అండ్ అధికారులు పట్టించుకోకపోయినా తానే స్వయంగా గుంతలను పూడ్చుడం పట్ల వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## పరిసరాల పరిశుభ్రతపై వ్యాసరచన పోటీలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని పర్ణశాల పీహెచ్‌సీ వైద్యాధికారి డా.రేణుకారెడ్డి ఆధ్వర్యంలో పర్ణశాలలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థిని, విద్యార్థులకు గురువారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ ఆదేశాల మేరకు పర్ణశాల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఈ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు, మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతి ప్రోత్సాహక బహుమతులను అందించారు. ఈ సందర్భంగా డా.రేణుకారెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ .. సీజనల్ వ్యాధులపై అవగాహన పెంచుకోవాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, ఫైలేరియా, తదితర వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. దోమల నుంచి లార్వా ఎలా వ్యాప్తి చెందుతుందో, ఆ లార్వాను అరికట్టాలంటే తీసుకోవాల్సిన చర్యల గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే లార్వాను తినే గంబూషియా చేపల గురించి వివరించారు. ఈ సందర్భంగా నీటి గుంతల్లోని గంబూషియా చేపలను, ఆయిల్‌బాల్స్‌లను వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం సమ్మయ్య, వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది వెంకటనర్సమ్మ, నాగేశ్వరరావు, అమ్మాజీ, సావిత్రి, నర్సమ్మ, పలువురు ఆశాకార్యకర్తలు, గ్రామపంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ మండల మహాసభలను జయప్రదం చేయండి

చర్ల, ప్రభాతవార్త :

చర్ల సీపీఐ పార్టీ కార్యాలయంలో గుంజి మల్యాద్రి అధ్యక్షతన ఏఐటీయూసీ మండల మహాసభల సన్నాహక సమావేశం గురువారం జరిగింది. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ .. భారతదేశంలోకార్మిక హక్కుల పరిరక్షణ కోసం కార్మికులచే స్వతంత్ర సమరయోధులు అయిన లాల్‌లజపతిరాయ్, నేతాజీ, సుభాష్‌చంద్రబోష్, వి.వి.గిరి, సరోజినిదేవినాయకుడు, ఎన్.ఎం.జోషి, వివన్‌చమన్‌లాల్, మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ లాంటి వారి నాయకత్వంలో అక్టోబర్ 31న 1920లో ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఆవిర్భవించిందని గుర్తు చేశారు. నాటి నుంచి నేటి వరకు సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ ఏఐటీయూసీ బలమైన సంఘంగా నిలిచి 44వ కార్మిక హక్కులను సాధించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరంతరం కార్మిక హక్కుల కోసం ఉద్యమిస్తున్న ఏఐటీయూసీ చర్ల మండల మహాసభలను జయదప్రం చేయడం కోసం ఈ నెల 12న కార్మికులు కదలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి నూప పోతయ్య, సాయిల తిరుపతి, నంబూరినాగేశ్వరరావు, తొదూరి అనిల్‌కుమార్, గోసంగి నాగేంద్ర, పుతిపాక రాజు, కట్టం కన్నారావు, పాగ ఆదినారాయణ, ఎస్కే ఖాజా, రవి, రాము, మునిగెల రామారావు, సాయి, వెంకట్రావు, రాజేష్, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# మధిర మండలంలో పడకేసిన పారిశుధ్యం

### ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు
### పట్టించుకోని అధికారులు

మధిరరూరల్-ప్రభాతవార్త: మధిర మండలంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. ప్రస్తుత వర్షాకాలం సీజన్ ప్రారంభం కావడంతో పలు గ్రామాల్లో రోడ్ల వెంట వర్షపునీరు నిలవడంతోపాటు రోడ్లన్నీ బురదమయంగా తయారయ్యాయి. రాష్ట్రంలో సర్పంచ్‌ల పదవీకాలం ముగిసి ఆరునెలలు గడుస్తున్నా ప్రభుత్వం ఇప్పటివరకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో పంచాయతీల్లో పారిశుధ్యం రాజ్యమేలుతుంది. ఇటీవల కాలంలో పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించినప్పటికీ ఆ అధికారులు గ్రామపంచాయతీల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో గ్రామపంచాయతీల్లో ప్రజాపాలన అటకెక్కింది. ఇప్పటికే గ్రామాల్లో మౌళిక అవసరాలు పరిశీలించే గ్రామకార్యదర్శులను బదిలీచేయ దంతో వారి స్థానంలో కార్యదర్శుల నియామకం



జరుగలేదు. దీంతో గ్రామపంచాయతీలు పారిశుధ్యం, తాగునీటి సరఫరాతోపాటు పలురకాల సమస్యలతో సతమతమవుతున్నాయి. గ్రామాల్లో ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు :గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలనలో పంచాయతీల్లో కార్యకలాపాలు అరకొరగా నడుస్తుండటంతో గ్రామాల్లో ఏవీధిలో చూసినా చెత్తాచెదారం, మురుగునీటితో నిండిపోయి దర్శనమిస్తున్నారు. దినికితోడు గ్రామాల్లో కలుషిత తాగునీరు సరఫరా అవుతుండటంతో ప్రజలు సీజనల్ వ్యాధుల బారినపడుతున్నారు. విషజ్వరాలు ప్రబలుతుండటంతో కొంతమంది ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకొంటుండగా మరికొంతమంది ఖమ్మం ఇతర ప్రాంతాల్లోని ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నారు. మరీ ముఖ్యంగా సైడ్ డ్రెయినేజీల్లో పేరుకుపోయిన మురుగునీటిని తొలగించే వారే లేకపోవడంతో ఆమురుగునీరంతా రోడ్లపై చేరి దుర్గంధం వెదజల్లుతుండని ప్రజలు వాపోతున్నారు. ప్రస్తుతం స్వచ్ఛదనం-పచ్చదనం పేరుతో గ్రామాల్లో ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, వైద్యసిబ్బంది హడావుడి చేసి ఫొటోలు దిగడమే తప్ప పారిశుధ్య నిర్మూలనకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లో పారిశుధ్య నిర్మూలనకు అలాగే విషజ్వరాలు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## ఆపదలో అండగా సీఎం సహాయనిధి

మధిరరూరల్, ఆగస్టు 8, ప్రభాతవార్త:



పేదవారికి సీఎం సహాయనిధి ఆపదలో అండగా నిలుస్తుందని మధిర మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు మధిర మండలం, పట్టణానికి చెందిన 27మంది బాధితులకు మంజూరైన రూ.1,07,00విలువైన చెక్కులను గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అన్నివర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పెద్దపీట వేస్తున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్నట్లు తెలిపారు. త్వరలోనే మధిరలో వందపడకల ఆసుపత్రిని మల్లు భట్టి విక్రమార్క కృషితో అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చావా వేణు, దారా బాలరాజు, అద్దంకి రవికుమార్, చిలివేరు బుచ్చిరామయ్య, షేక్.జహంగీర్, అయేసా కమాల్, కర్నాటి రామారావు, బొమ్మకంటి హరిబాబు, మువ్వా వెంకయ్యబాబు, నిడమానూరి వంశీకృష్ణ, అయిలూరి సత్యనారాయణరెడ్డి, ఇకిటాల కృష్ణ, పగిడిపల్లి డేవిడ్, మైలవరపు చక్రీ, అక్కినపల్లి నాగేశ్వరరావు, బొర్రా శ్రీనివాసరావు, బాహాటం వనజ, దూదేకుల జానీ పాల్గొన్నారు. అలాగే సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.50వేల చెక్కును మధిర మునిసిపాలిటీలోని 21వ వార్డుకు చెందిన మునగంటి సంగయ్య అనే బాధితుడికి డివిజన్ కౌన్సిలర్ యర్రగుంట లక్ష్మీరమేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కోట నాగరాజు, కటారపు నాగరాజు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

మధిరరూరల్, ఆగస్టు 8, ప్రభాతవార్త:



మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో బాలగణేష్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. 38సంవత్సరాలు సుదీర్ఘంగా ముగించుకొని 39వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా గణేష్ ఉత్సవాలను కమిటీ సభ్యులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎఫర్ట్ - క్రై ఆర్ట్ ఫెస్ట్‌ను ప్రారంభించిన అధికారులు

బోనకల్, ఆగస్టు 8, ప్రభాతవార్త :



ఆడపిల్లలు సంపూర్ణ విద్యను పూర్తి చేసుకున్న ప్పుడే దేశం కూడా అభివృద్ధి చెందుతుందని మండల రెవిన్యూ అధికారి అనిశెట్టి పున్నం చందర్ గురువారం పేర్కొన్నారు. ఎఫర్ట్ – క్రై సంస్థ ఆధ్వర్యంలో పూరీ పడాయి దేకే బలాయి అనే ప్రోగ్రాంలో భాగంగా బాలికల విద్య యొక్క ప్రాముఖ్యతను చాటి చెబుతూ చేస్తున్న వివిధ కార్యక్రమాలతో పాటు మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆమె నేర్చుకోగలదని, ఆమె నాయకత్వం వహించగలదనే టైటిల్‌తో ఆడపిల్లల చదువు గొప్పతనాన్ని తెలియజేస్తూ ప్రతి ఆడపిల్ల చదువుకునే ప్రపంచం అనే అంశంపై ఆర్ట్ ఫెస్ట్‌ను నిర్వహించారు. ఈ విధంగా నిర్వహించిన ఆర్ట్‌లు అన్నింటిని స్థానిక మండల వనరుల కేంద్రం ఆవరణలో ప్రదర్శించారు. ఈ ప్రదర్శనకు ముఖ్య అతిథులుగా హాజరైనటువంటి స్థానిక తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ మాట్లాడుతూ.... పిల్లల్లో చాలా గొప్ప సృజనాత్మకత దాగి ఉంటుందని, దానిని వెలికి తీయుటకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా అవసరమని అన్నారు. అనంతరం సబ్ ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోలీస్ కే మధుబాబు మాట్లాడుతూ.... పిల్లల్లో నేర్చుకునే జిజ్ఞాస అధికంగా ఉంటుందని, వాటికి తగినట్లుగా శిక్షణ ఇచ్చినట్లయితే ప్రతి పిల్లవాడు చాలా గొప్పగా తయారవుతారన్నారు. ముఖ్యంగా ఆడపిల్లల చదువు ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ నోడల్ అధికారి దామాల పుల్లయ్య మాట్లాడుతూ.... పిల్లలకు చదువుతో పాటు ఇలాంటి మానసిక వికాసం పెంచే కార్యక్రమాలను తరచుగా నిర్వహించాలని, దానివల్ల చదువులో రాణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం పద్మలత, ఎఫర్ట్ సంస్థ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ సురేష్, సిబ్బంది కరుణ, అరుణ, నర్సమ్మ, రాణి, కార్తీక్, ఉషా, లాల్‌బీ, దేవమణి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

మధిరరూరల్, ఆగస్టు 8, ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఆత్కూరు గ్రామంలో కుంటబీడు నుంచి ఆర్అండ్‌బీ ప్రధాన రహదారి వరకు రోడ్డు నిర్మాణానికి ఇటీవల డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. రూ.1.20లక్షలతో చేపట్టనున్న ఈ రోడ్డు పనులను గురువారం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో లింకు రోడ్ల కోసం రూ.350కోట్లు మంజూరు చేసి రోడ్ల పనులను త్వరితగతిన పూర్తిచేస్తున్నందుకు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో లింకు రోడ్లకు మహర్దశ పట్టనున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు బల్లేపోగు సత్యానందం, మీనుగు వెంకటేశ్వర్లు, హైదర్‌సాహెబ్, మదార్‌సాహెబ్, కంభంపాటి వెంకటేశ్వరమ్మ, మరియమ్మ పాల్గొన్నారు.




## చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

### -ఎమ్మార్పిఎస్‌నేత సునీల్ మాదిగ

మధిర,ఆగస్టు8(ప్రభాతవార్త



ఈనెల 13న నిర్వహించనున్న ఎమ్మార్పిఎస్ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని మాదిగ సామాజికవర్గం విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు కూరపాటిసునీల్‌మాదిగ పిలుపునిచ్చారు. గురువారం మధిరలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 30ఏళ్ళ సుదీర్ఘవర్గీకరణ పోరాటంకు దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో మాదిగసామాజికవర్గాన్ని నిజమైన న్యాయం దక్కనున్నదన్నారు. ఈపోరాటాన్ని నిర్వహించిన నాయకుడు మందాకృష్ణమాదిగ ఈనెల 13న ఢిల్లీనుండి హైదరాబాద్‌కు రానున్న నేపథ్యంలో ఆయనకు ఘనంగా స్వాగతం పలికేందుకు జిల్లానుండి పెద్దఎత్తున్న శ్రేణులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. నాయకులు కూరపాటిప్రభాకర్, ఊటుకూరు రత్నాకర్, కోటహనుమంతరావు,కొండురూ రాజేష్, బలవంతపు నర్సింహారావు మాదిగ,తేళ్ళూరిరాజారత్నం,ప్రభాకర్ పాల్గొన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయుడు 'కంభంపాటి'మృతి

మధిర,ఆగస్టు8(ప్రభాతవార్త



మధిర పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు కంభంపాటి సత్యనారాయణ(90) అనారోగ్యంతో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందారు. ఈయన పిఆర్‌టియు ఉపాధ్యాయసంఘం సీనియర్ సభ్యులుగా ఉపాధ్యాయుల సమస్యలపై కృషిచేసారు. ఈయన భార్య నారాయణమ్మ సంఘం రాష్ట్ర బాధ్యురాలిగా పనిచేసి ఇటీవలే మృతిచెందారు. ఈయన మృతిపట్ల పిఆర్‌టియు సంఘం నాయకులు, పట్టణ ప్రముఖులు, ఉపాధ్యాయులు సంతాపాన్ని వ్యక్తంచేసారు.

## 12న పాలిటెక్నిక్ స్పాట్ కౌన్సిలింగ్

మధిర,ఆగస్టు8(ప్రభాతవార్త

పదోవతరగతి ఉత్తీర్ణులై ఉండి పాలిసెట్ ప్రవేశపరీక్షరాసి ఉన్న విద్యార్థులు ఈనెల12 మండల పరిధిలోని ఖాజీపురం ప్రభుత్వపాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించే స్పాట్‌కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని ప్రిన్సిపాల్ సాంబయ్య తెలిపారు. మెకానికల్,సివిల్ విభాగాల్లో సీట్లు ఖాళీలున్న విద్యార్థులు ఈనెల 11వరకు కళాశాల కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈనెల12న నిర్వహించే స్పాట్ కౌన్సిలింగ్‌లో సీట్లను కేటాయించడం జరుగుతుందని, అర్హత,ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అగ్రి' పాలిటెక్నిక్‌లో 12న స్పాట్ కౌన్సిలింగ్

మధిర,ఆగస్టు8(ప్రభాతవార్త

మధిర పట్టణంలోని ప్రభుత్వ అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిన సీట్ల భర్తీకోసం ఈనెల 12న స్పాట్ కౌన్సిలింగ్ ను నిర్వహించనున్నారు. 10వతరగతి ఉత్తీర్ణులై ఆసక్తి కలిగిన విద్యార్థులు 12న హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో ఉన్న ప్రొ.జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్శిటీ ప్రాంగణంలో ఈస్పాట్ కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్**

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 8 - ప్రభాతవార్త:*
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని, అందుకు అనుగుణంగా కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ



రంగాకిరణ్ అన్నారు. మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ అధ్యక్షతన నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని, ఎంపీటీసీ, జెడ్పీటీసీలు ఎక్కువ సంఖ్యలో గెలుచుకోవాలన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు హామీలు అమలు చేయాలని, రైతులకు ఎటువంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని, రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఇవ్వాలని, కౌలు రైతులకు సైతం ఇస్తానన్న రైతు భరోసా రైతు కూలీలకు ఇస్తానన్న రూ.12 వేలు వెంటనే అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో నోముల రమేష్, నాగేంద్రబాబు, పొనిశెట్టి వెంకటేశ్వర్లు, శివాజీ పాల్గొన్నారు.

## ప్రవీణ్ కుటుంబాన్ని పరామర్శించిన కోనేరు చిన్ని

*రుద్రంపూర్, ఆగస్టు 8 - ప్రభాతవార్త:*
మండలంలోని పెనగడప పంచాయతీలో ఇటీవల మృతి చెందిన వాడే ప్రవీణ్ పెద్దకర్మ గురువారం జరిగింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు



కోనేరు సత్యనారాయణ (చిన్ని) మృతుడి ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట రావి రాంబాబు, అల్లి వినయ్, ముద్దంగుల మేఘనాథ్, వాసం రామకృష్ణ, కోరం కృష్ణ, బండి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పామును పట్టుకున్న ప్రాణధార ట్రస్టు

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 8 - ప్రభాతవార్త:*



మున్సిపాలిటీ పరిధిలోని 34వ వార్డు కూలీలైన్‌లో మసీదు వెనుక భామున ఉన్న జన సమూహంలో, ఇంటి ప్రదేశంలో పాము కనిపించింది. ఇది చూసిన వారు వెంటనే మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాసుల ఉమారాణికి ఫోన్ చేయగా ఆమె హుటాహుటిన ప్రాణధారట్రస్టుకు తెలియజేశారు. ట్రస్టు చైర్మన్ సంతోష్ అక్కడికి చేరుకొని చాకచక్యంగా పామును పట్టుకున్నారు. అటవీ ప్రాంతంలో పామును వదిలిపెట్టారు.

## యాజమాన్యమే కార్మికుల ఇన్‌కంట్యాక్స్ చెల్లించాలి

*రుద్రంపూర్, ఆగస్టు 8 - ప్రభాతవార్త:*
సింగరేణి కార్మికులకు ఆదాయ పన్ను రాష్ట్ర ప్రభుత్వ పన్నుల నుంచి రియింబర్స్‌మెంట్ యాజమాన్యమే చెల్లించాలని బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. ఏరియాలోని పీవీకే 5 ఇంక్లైన్ గనిలో సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బీఎంఎస్ ద్వారా సమావేశం నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణితో కలిసి ఆయన మాట్లాడుతూ... సంస్థ సాధించిన టర్నోవర్ నుంచి ప్రతీ ఏడాది 51 శాతం వాటా కలిగిన ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు చెల్లిస్తున్నామని, సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నుల నుంచి రియింబర్స్‌మెంట్ యాజమాన్యమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మొగిలిపాక రవి, నాగేశ్వరరావు, శ్రీనివాస్, బండారి శ్రీనివాస్, తాండ్ర మొగిలి, గోగుల రవిలు పాల్గొన్నారు.



## కమ్యూనిటీ హాల్‌ను సందర్శించిన ఐఎన్‌టీయూసీ నాయకులు

*రుద్రంపూర్, ఆగస్టు 8 - ప్రభాతవార్త:*
కార్మిక ప్రాంతమైన గౌతంపూర్‌కాలనీలోని కమ్యూనిటీ హాల్‌ను ఐఎన్టీయూసీ నాయకులు సందర్శించారు. కార్మికుల చిరకాల స్వప్నమైన



ఏసీలు ఏర్పాటు చేసిన సింగరేణి సంస్థకు, ఏరియా జీఎం శాలెంరాజుకు, సివిల్, వర్క్‌షాప్ అధికారులకు ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ కృతజ్ఞతలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా కాలనీలో ఉన్న కమ్యూనిటీ హాల్‌ను ఏసీలు ఏర్పాటు చేయమని గతంలో ఎన్నోసార్లు జీఎంకు మెమోరాండం ఇవ్వడం జరిగిందని, వారు స్పందించి ఏసీలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భీముడు, చిలక రాజయ్య, ఎండీ సత్తార్‌పాషా, సకినాల సమ్మయ్య, గోల్కొండ నవీన్, రిషిశ్వరరావు, లెనిన్‌బాబు, కుసున ప్రసాద్, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, కేర్ టేకర్ మామిడి రాజేశ్వరరావు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## సివిల్స్ ఆశావాహులకు అభయహస్తం గడువు పొడిగింపు

*కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు8 - ప్రభాతవార్త:*
సివిల్స్ ఆశావాహులకు ఆర్థికసాయాన్ని అందించే రాజీవ్‌గాంధి అభయహస్తం గడువును ఈనెల 12వరకు పొడిగించినట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. సివిల్స్ ప్రిలిమినరీలో ఉత్తీర్ణతను సాధించిన రాష్ట్ర యువతకు సంస్థ తరపున రూ.లక్ష ఆర్థిక సాయాన్ని అందించడం ఈ పథకం ఉద్దేశ్యమన్నారు. ఈ పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి, డీసీఎం భట్టి విక్రమార్కలు గత నెల 20న ప్రారంభించారని గుర్తు చేశారు. దరఖాస్తుల సమర్పణకు ఈనెల 6న గడువు ముగిసిందని, అభ్యర్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు గడువును పొడిగించామన్నారు. ఆసక్తి, అర్హతను కలిగి ఉన్న అభ్యర్థులు సింగరేణి వెబ్‌సైట్‌ను సందర్శించి, దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## స్వాతంత్ర్య వేడుకలకు కళారూపాల ఎంపిక

*కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు8 - ప్రభాతవార్త:*
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రదర్శించే కళారూపాలను ఎంపిక చేశారు. గురువారం కొత్తగూడెంలోని సీఈఆర్ క్లబ్‌లో వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పలు కళారూపాలను ప్రదర్శించారు. వాటిల్లో ఉత్తమమైన వాటిని సింగరేణి ఆధ్వర్యంలో ప్రకాశం మైదానంలో నిర్వహించే దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రదర్శనకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో డీవైపీఎంలు శివకుమార్, జీకే.కిరణ్‌కుమార్, కమ్యూనికేషన్ అధికారి శ్రీనివాసరావు, సేవా కోఆర్డినేటర్లు ఇజాజ్ షరీఫ్, స్కౌట్స్ అండ్ గైడ్స్, విద్యార్థులు, పీఈటీలు పాల్గొన్నారు.






## సత్ప్రవర్తనతో మెలగాలి: డీఎస్పీ రెహమాన్

**- టూటౌన్‌లో రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్స్‌కు కౌన్సిలింగ్**

*కొత్తగూడెం క్రైం, ఆగస్టు 8 - ప్రభాతవార్త:*
రౌడీషీటర్లు, సస్పెక్ట్ ఉన్న వారు సత్ప్రవర్తనతో మెలగాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు,



సస్పెక్ట్ ఉన్న వ్యక్తులతో నిర్వహించిన కౌన్సిలింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో నిర్వహించే లక్ష్యంతో ప్రజాశాంతికి భంగం కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సస్పెక్ట్, రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని అన్నారు. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ ఉన్న వారు ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బంది కరంగా ప్రవర్తిస్తూ ప్రజాశాంతికి భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. ప్రవర్తన మార్చుకోకుండా ఎవరైనా శాంతి భద్రతలకు భంగం వాటిల్లేలా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పీడీ యాక్టులు నమోదు చేస్తామన్నారు. నియమ నిబంధనలను పాటిస్తూ సత్ప్రవర్తనతో మెలుగుతున్న వారిపై ఉన్నతాధికారుల షీట్స్‌ను తొలగించే విధంగా ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ సీఐ రమేష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత స్వయం ఉపాధి వృత్తి విద్యా శిక్షణ పొందిన మహిళలకు రాత పరీక్ష

*రుద్రంపూర్, ఆగస్టు 8 - ప్రభాతవార్త:*
సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఆర్‌సీవోఏ క్లబ్‌లో గురువారం సేవా సమితి ఆధ్వర్యంలో టైలరింగ్, మగ్గం వర్క్స్ తదితర వృత్తి విద్యా శిక్షణను ఆర్థిక సంవత్సరం 2023-24లో పూర్తి చేసిన మహిళలకు రాత పరీక్ష నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా ఏరియా సేవా అధ్యక్షురాలు మధురవాణి శాలెంరాజు పాల్గొని ప్రారంభించారు. సంస్థ అందిస్తున్న ఉచిత స్వయం ఉపాధి శిక్షణను పొందిన మహిళలు వారి కుటుంబాలకు ఆర్థిక సహాయంగా ఉండాలని, అలాగే నిరుద్యోగతను తగ్గించేందుకు మహిళలకు, గర్భిణీలకు ఈ అవకాశం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ వృత్తి శిక్షణను నేర్చుకున్న మహిళలు తమ ద్వారా ఇతరులకు జీవనోపాధి కల్పించే విధంగా ఉండాలని తెలియజేశారు. ఈ ఆర్థిక సంవత్సరం 2024-25కు గాను కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కోర్సులు టైలరింగ్, మగ్గం వర్క్స్ కోరునసలను జలగం నగర్, సత్తుపల్లిలో ప్రారంభించారు. ఈ కోర్సుల్లో చేరిన మహిళలు, గృహిణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణ పొందిన 159 మంది మహిళలకు గాను 151 మంది మహిళలు కిష్టారం, ఎన్‌టీఆర్ నగర్, పీవీ నరసింహారావు కాలనీ సేవా సెంటర్‌లో రాత పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పీవో దేవదాస్, విజయ సందీప్, పద్మజా కోటిరెడ్డి, ఉపాశ్రీ ప్రహ్లాదలు పాల్గొన్నారు.



# పాల్వంచ మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నా





- పాల్వంచ సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నా
- అపరిష్కృత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాను
- లోతట్టు ప్రాంతాల సమస్యలకు పరిష్కారం చూపిస్తాం
- కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**పాల్వంచ, ఆగస్టు 8 - ప్రభాతవార్త:** పాల్వంచ సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నానని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రజలతో ఎమ్మెల్యే ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. పాల్వంచ మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నట్లు చెప్పారు. పాల్వంచ మండల, పట్టణ పరిధిలోని అపరిష్కృత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని అన్నారు. పట్టణ పరిధిలోని వార్డుల్లో రక్షిత మంచినీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి కావాల్సిన నిధులు మంజూరు అయ్యాయని, నిర్మాణ పనులను త్వరలో ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తానని హామీ ఇచ్చారు. అధికారులు, ప్రజలు, ప్రజాప్రతినిధుల సమిష్టి కృషి నిర్ణయాలతో నియోజకవర్గంలో సమస్యలన్ని పరిష్కరించుకుందామని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వివేక్, మున్సిపల్ కమిషనర్ డాకు నాయక్, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, నూకల రంగారావు, అడుసుమల్లి సాయిబాబు, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, సుధాకర్, పద్మజ, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, ఇట్టి వెంకట్రావ్, అన్నారపు వెంకటేశ్వర్లు, శనిగరపు శ్రీనివాసరావు, ముత్యాల కిరణ్‌లు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ ఇంకుడు గుంట నిర్మించాలి





- వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భజలాలు అభివృద్ధికి తోడ్పడాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

*చుంచుపల్లి, ఆగస్టు 8 - ప్రభాతవార్త:*

మండలంలోని విద్యానగర్‌కాలనీ పంచాయతీలో నిర్మించినటువంటి రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ఇంకుడు గుంట నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు. ప్రతీ ఒక్కరూ ఇంకుడు గుంటను నిర్మించాలని తద్వారా ప్రతీ భవనంపై పడినటువంటి వర్షపు నీటి చుక్కను ఒడిసి పట్టి భూగర్భజలాల అభివృద్ధికి తోడ్పాడాలని, ఇందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రభుత్వ భవనాలతో పాటు ప్రైవేట్ భవనాల వద్ద ప్రతీ ఒక్కరూ వీటిని నిర్మించి భావితరాల భవిష్యత్తుకు బాట వేయాలని అన్నారు. విద్యానగర్ పంచాయతీలో నిర్మించినటువంటి రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్‌తో పాటుగా కొత్త వరవడి తోటి ఏర్పాటు చేసినటువంటి పిచ్చి గడ్డిని తొలగించి యంత్రాన్ని పరిశీలించారు. ఈ విధానం చాలా బాగుందని, ఈ యంత్రాన్ని అందరూ ఉపయోగించే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం పంచాయతీలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విద్యాచందన, తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో అశోక్‌కుమార్, ఎంపీవో సత్యనారాయణ, ఈజీఎస్ ఈసీ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం విజయవంతం చేయాలి

- మండల ప్రత్యేక అధికారి రమేష్

*పాల్వంచ టౌన్, ఆగస్టు 8 - ప్రభాతవార్త:*



స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి రమేష్ అన్నారు. రామచంద్రాపురం పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. వంటగది కేటాయించాలని హెచ్ఎం రమేష్ రాథోడ్ కోరారు. ప్రాథమికోన్నత పాఠశాల, గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ సెంటర్, హెల్త్ సెంటర్‌ని సందర్శించి స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని, అనంతరం పాఠశాలల్లో అంటువ్యాధులు, జ్వరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ కార్తీక్, ఎంపీవో లక్ష్మయ్య, వీవో సత్యవేణి, ఉపాధ్యాయులు సురేష్, కిషన్, సీత, వెంకటలక్ష్మి, కేశవులు, బుగ్గ వెంకటేశ్వర్లు, వెంకట నర్సమ్మ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి

- మురుగు గుంటల్లో గంబూషియా చేపలు వదిలిన డీఎంహెచ్‌వో

*పాల్వంచ, ఆగస్టు 8 - ప్రభాతవార్త:*



ప్రస్తుత వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు వైద్య సిబ్బంది ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్‌నాయక్ సూచించారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మలేరియా అధికారి డాక్టర్ స్పందనతో కలిసి ఆయన మున్సిపాలిటీలో పర్యటించారు. పాల్వంచ మున్సిపాలిటీలోని అయ్యప్పనగర్ గ్రామంలో ఆరోగ్యకార్యక్రమం నిర్వహించారు. కీటక వ్యాధులకు దూరంగా ఉండాలని అన్నారు. పరిశుభ్రత పాటించాలని, మురికి నీరు ఉన్న స్థానంలో గంబూషియా చేపలు వేయాలని అన్నారు. ఆయిల్ బాల్స్ వేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, గుడిపాడు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రతాప్, సిబ్బంది పాల్గొన్నారు.




## గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య నిర్వహణపై దృష్టిపెట్టాలి

- రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల




**పాల్వంచ టౌన్, ఆగస్టు 8 - ప్రభాతవార్త:** గ్రామాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ సిబ్బంది పారిశుధ్య నిర్వహణపై దృష్టి పెట్టాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం పాల్వంచ మండల పరిధిలోని దంతెలబోర పంచాయతీ గంగాదేవిగుప్ప గ్రామంలో కొత్వాల విస్తృతంగా పర్యటించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ఆవరణలో కొత్వాల మొక్కలునాటారు. డ్రైన్లు శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడి చల్లించారు. దోమల నివారణకు గంబూషియా చేపలు బురద గుంటల్లో వేశారు. గత 20 రోజులుగా రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు పడుతున్న నేపధ్యంలో గ్రామాల్లో పారిశుధ్యం లోపిస్తుందని, అధికారులు పారిశుధ్య నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు. వైద్య సిబ్బంది గ్రామాల్లో క్యాంపులు నిర్వహించి రక్త పరీక్షలు, మందులు పంపిణీ చేపట్టాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి.రాజు, వైద్య ఆరోగ్య పర్యవేక్షణాధికారి పొలగాని కృష్ణయ్య, గ్రామ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, మాజీ సర్పంచ్ తెల్లం అలివేలు, కొండం వెంకన్న, చౌగాని పాపారావు, కాపర్తి వెంకటాచారీ, కాపా శ్రీనివాసరావు, అయినంపూడి కోటేశ్వరరావు, తెల్లం మహేష్, హెల్త్ ఏఎన్ఎం జ్యోతి, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి జన్మనక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు

- పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

*పాల్వంచ టౌన్, ఆగస్టు 8 - ప్రభాతవార్త:*




పేరొందిన పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి జన్మనక్షత్రం ఉత్తరానక్షత్రం సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి బృందావనం నర్సింహామూర్తి ఆధ్వర్యంలో స్వామివారికి గణపతి హోమం, అభిషేకాలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల్లో డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బందెల శ్రీనివాస్, కాల్వ భాస్కర్‌రావు, కనగాల రాంబాబు, మేడిద సంతోష్‌గౌడ్, మిర్యాల కమలాకర్, కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న, కాపర్తి వెంకటాచారీ, కాపా శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# నన్ను నమ్ముకున్న జక్కంపూడికి ఏమీ చేయలేకపోయా..








**- తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు జక్కంపూడి పాత్రే కీలకం**

**- భావోద్వేగంతో మంత్రి తుమ్మల**

**తల్లాడ, ఆగస్టు 08, ప్రభాతవార్త**

నన్ను నమ్ముకుని చివరి వరకు తనతోనే ఉన్న ఆప్పుడు జక్కంపూడి కృష్ణమూర్తి కుటుంబానికి ఏమీ చేయలేకపోయానని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక ఆర్‌డి గార్డెన్‌లో జక్కంపూడి కృష్ణమూర్తి, ప్రేమలతల సంతాప సభ రైతు సంఘం నేత గుత్తా వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు నివాళులర్పించిన అనంతరం తుమ్మల మాట్లాడుతూ జక్కంపూడి కుటుంబం నాకు మొదటి నుంచి వెన్నంటి ఉందని, ఆనాడు గ్రామ అభివృద్ధి కోసం తనతో కలిసి రాజకీయాల్లోకి వచ్చారని గుర్తు చేశారు. ఆనాడు గ్రామాభివృద్ధి కోసం తనతో కలిసి రాజకీయాల్లోకి వచ్చారని గుర్తు చేశారు. మండల అభివృద్ధికి నిధులు మంజూరు కోసం తన నియోజకవర్గంతోనే పాటే తల్లాడకు నిధులు మంజూరు చేయించానని, రేవంత్‌రెడ్డి మంత్రి వర్గంలో తాను మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక, నాలుగు సార్లు బిల్లుపాడు వచ్చానని, ఈ విధంగా సంతాప సభలో పాల్గొనాల్సి వస్తుందని ఊహించలేదని తుమ్మల కండ్లలో నీళ్ళు చెమర్చుకుని భావోద్వేగానికి గురయ్యారు. మొదటి సారి ఎమ్మెల్యేగా తాను పోటీ చేసి గెలిచినప్పుడు ఆ విజయంలో జక్కంపూడి కీలక భాగస్వామిగా వ్యవహరించారని గుర్తు చేశారు. దీంతో జక్కంపూడితో నా బంధం చివరి వరకు ఉందని, భవిష్యత్తులో కూడా ఉంటానని భరోసా కల్పించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రాజకీయాల్లో ఎప్పుడు ఒకే సిద్దాంతంలో చివరి వరకు నమ్ముకున్న నాయకుడితో పయనించడం జక్కంపూడికే చెల్లుబాటు అయిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, బాలసాని లక్ష్మీనారాయణ, కొండబాల కోటేశ్వరరావు, నల్లమోతు భాస్కరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోట్రు ప్రసాద్, తుమ్మల యుగంధర్, బాగం హేమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## పాత కలెక్టర్ ఆఫీస్‌లో మొక్కలు నాటిన కలెక్టర్, మేయర్

**కార్పొరేషన్, ఆగస్టు 8, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం గురువారం విజయవంతంగా 4వ రోజు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని నగరంలో ప్రభుత్వ మెడికల్ కాలేజి పాత కలెక్టర్ ఆఫీస్ ప్రాంగణం నందు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, సిడిఎంఎ డైరెక్టర్ విపిగౌతమ్, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య మొక్కలు నాటి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, స్థానిక కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, సహాయ కమిషనర్ సంపత్‌కుమార్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

# మాదిగలకు 12శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

**రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ చేయాలి**

**సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పు అభినందనీయం**

**రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు రాజ్యసభ సీటు కేటాయించాలి**

**విలేకరుల సమావేశంలో తెలంగాణ మాదిగ జేఏసి వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి**



**ఖమ్మం, ఆగస్టు 8, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 12శాతం రిజర్వేషన్లు కల్పించి అమలు చేయాలని తెలంగాణ మాదిగ జేఏసి వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి అన్నారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలమైన తీర్పు వెల్లడించి దేశంలోని అన్ని రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణకు అనుకూలమైన తీర్పు వెల్లడించి దేశంలోని అన్ని రాష్ట్రాలు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ జనాభా దామాషా ప్రకారం అమలు చేయాలని ఆ అధికారం రాష్ట్రాలకే ఉందని ఇచ్చిన తీర్పు అభినందనీయమన్నారు. ఎమ్మార్పీఎస్ 7శాతం రిజర్వేషన్ల కోసమేనా 30ఏళ్ల ఉద్యమం చేసింది..? దీని ప్రకారం కేవలం మాదిగలకు 6,7 శాతం కోసమే ఉద్యమం చేస్తే దానికి అర్ధం లేదని, తెలంగాణ మాదిగల చిరకాల డిమాండ్ 12శాతాన్ని అమలు చేయాలన్నారు.

అసెంబ్లీలో ప్రకటించిన విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి త్వరగా ఎస్సీ వర్గీకరణకు ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చి మాదిగలకు విద్య,ఉద్యోగ, ఉపాధిలలో 12శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. పంజాబ్ రాష్ట్రం వేసిన పిటీషన్‌కు అనుకూలంగా సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు తీర్పు ఇవ్వడం సంతోషదాయకమన్నారు. ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంత అన్న మాన్యవార్ కాన్సిరాం ప్రకారం మాదిగలకు సరైన కోట దక్కేందుకు చేసే పోరాటానికి సిద్దం అవుతున్నామని అందుకు భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించనున్నట్లు వెల్లడించారు. అదే విధంగా ఈ నెల 11న హైద్రాబాదులో జగజ్జీవన్ రామ్ భవనంలో జరిగే మాదిగ సంఘాల సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మాదిగల రాజకీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు వక్కలగడ్డ సోమచంద్రశేఖర్, మాదిగ జేఏసి రాష్ట్ర కన్వీనర్ కొడారి వినాయకరావు, మాదిగ జేఏసి రాష్ట్ర కన్వీనర్ రాష్ట్ర కన్వీనర్ మట్టె గురుమూర్తి, సీనియర్ నాయకులు చారీ శ్రీరామ్, మాదిగ విద్యార్ధి జేఏసి రాష్ట్ర కన్వీనర్ మీసాల మహేష్, మాదిగ జేఏసి జిల్లా అధ్యక్షులు నెమలి కిషోర్, సీనియర్ నాయకులు సిద్దార్ద పూలే, జిల్లా ప్రధాన కార్యదర్శి మాతంగి అనిల్, సీనియర్ నాయకులు వేల్పుల మురళి, మహిళా నాయకురాలు మందా ఉషా, మట్టే ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలి

**- మణుగూరు ఎస్సీ బాలుర హాస్టల్‌ను సందర్శించిన అధికారులు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 8 :**

విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావులు అన్నారు. గురువారం వారు మణుగూరు ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్‌ను సందర్శించి పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, హాస్టల్ రిజిస్టర్‌ను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. తొలుత విద్యార్థులతో మాట్లాడి సమస్యలేమైనా ఉన్నాయా అని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వీరస్వామి, మెడికల్ ఆఫీసర్, హాస్టల్ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతను దెబ్బతీసేందుకు యాజమాన్యం కుట్ర

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 8 :**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఫిట్టర్ల ఐక్యతను దెబ్బతీసేందుకు యాజమాన్యం భారీకుట్ర చేస్తుందని ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం పీవీకాలనీలోని టీబీజీకేఎస్ కార్యాలయం నందు విలేకరులతో మాట్లాడారు. ఏరియాలో పనులకు అనుకూలంగానే ఫిట్టర్ల సంఖ్య ఉందని అన్నారు. అడ్మినిస్ట్రేషన్‌గ్రౌండ్ కింద 15మంది ఫిట్టర్లను కొత్తగూడెం ఏరియాకు బదిలీచేస్తూ కార్పోరేట్‌వారు సర్క్యూలర్ జారీచేస్తే ఏరియా అధికారులు ఇక్కడి పనులను ఉదహరిస్తూ కార్పోరేట్‌కు నివేధిక పంపించడంతో ఏడుగురు ఫిట్టర్లను నిలుపుదలచేయడం జరిగిందన్నారు. బదిలీ ఆర్డర్‌లో ఉన్న 15మంది ఫిట్టర్లలో ముగ్గురు కొత్తగూడెం ఏరియాకు చెందినవారు కావడంతో వెంటనే రిలీవింగ్ తీసుకున్నారని మిగతా 12మందిలో 7గురు పీకేఓసీ-2కు తీసుకోవడం జరిగిందని అన్నారు. మిగతా 5గురు ఆయా గనులు, డిపార్ట్‌మెంట్లవారు మస్టర్ లాక్ చేయడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు వారిని మ్యాన్‌పవర్ అవసరం ఉన్న దగ్గర తీసుకోవాలని ఆయన కోరారు. ఇటీవల ఏరియాలో ఇండస్ట్రీయల్ రిలేషన్స్ దెబ్బతినేలా, సంస్థ నష్టపోయే విధంగా కొంతమంది అధికారులు ప్రవర్తిస్తున్నారని, యాజమాన్యం స్పందించి అందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతిఒక్క ఫిట్టర్‌ను విధుల్లోకి తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు.

## నల్లబ్యాడ్జీలతో న్యాయవాదుల నిరసన

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 8 :**



జనగామ పోలీస్‌స్టేషన్‌లో న్యాయవాద దంపతులపై పోలీసుల దాడికి నిరసనగా మణుగూరు జ్యూడీషియల్ ఫస్ట్‌క్లాస్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం న్యాయవాదులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. న్యాయవాద దంపతులపై దాడికి పాల్పడ్డ సీఐ, ఎస్సై, సిబ్బందిపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనికి నిరసనగా రెండు రోజులు విధులు బహిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు.

# సర్వజ్ఞలో వన మహోత్సవం




ఖమ్మం విద్యావిభాగం,ఆగస్టు 8,ప్రభాతవార్త:

మన సర్వజ్ఞ స్కూల్లో జరిగిన వన మహోత్సవ కార్యక్రమంలో మొదటి తరగతి నుండి ఐదవ తరగతి పిల్లలు చాలా ఉత్సాహంగా రకరకాల పూలమొక్కలు, పండ్ల మొక్కలు నాటి వాటి ప్రాముఖ్యత, ప్రయోజనాలని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చాలా మంది పిల్లలకి మొక్కల పేర్లు వాటిని పూసే పూలు, కాయల గురించి తెలుసుకునే అవకాశం కలిగింది. అదే విధంగా పిల్లలు వారి తల్లిదండ్రులు ఇచ్చిన మొక్కలు, కుండిలను ఎంతోశ్రద్ధగా వారి స్నేహితులతో పంచుకొని వారి ఉపాధ్యాయుల సహాయంతో ఆసలు మొక్కలు ఎలా నాటాలో మొక్కల వల్ల ప్రయోజనాలు లాభాలు, మొక్కల వల్ల మన ప్రకృతికి కలిగే లాభాలు ఏమిటో ప్రత్యక్ష పాఠం నేర్చుకున్నారు. ఈ సందర్భంగా స్కూలు యాజమాన్యం డైరెక్టర్స్ ఆర్వీ నాగేంద్రకుమార్, నీలిమా వారు కూడా పిల్లలకి అర్ధమయ్యే శైలిలో భుమాతకి మొక్కల యొక్క అవసరం ఎంత ఉంది అనేది వివరించారు. అలాగే ప్రతి ఒక్కరికి సంబంధించిన ముఖ్య రోజుల్లో ఒక మొక్కని నాటమని సూచించారు. డైరెక్టర్ నీలిమ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ప్రోత్సాహాన్ని అందించిన తల్లిదండ్రులు పిల్లలకు అభినందనలు తెలుపుతూ ప్రాముఖ్యత, మొక్క ప్రతి భాగము ఉపయోగకరం వాటి ప్రయోజనాలను పిల్లలకు వివరించారు. కాలుష్యాన్ని తగ్గించడానికి మన జీవన శైలిని మెరుగు పర్చుడానికి మొక్కలు ఎంతో ఉపయోగకరమని ఈ సందర్భంగా తెలిపారు. పిల్లలు రకరకాల ప్లేకార్స్‌ను ఉపయోగించి అందమైన నినాదాలు చేస్తూ మొక్కలను నాటి ఎంతో ఆనందించారు. ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలి మరియు మొక్కలను పరిరక్షించుకోవాలి, పర్యావరణాన్ని కాపాడుకోవాలి మొక్కలను పెంచండి జీవితాలను కాపాడుకోండి, చెట్టు లేనిది జీవితం లేదు, పర్యావరణాన్ని కాపాడితే రేపటి రోజు బాగుంటుంది ప్రపంచాన్ని స్వర్ణ హరితంగా మార్చుకోవాలంటూ నినాదాలు తెలిపారు. ఇలా రకరకాల నినాదాలతో సర్వజ్ఞ పాఠశాల మారుమ్రోగింది. పిల్లలందరూ వారి ఉపాధ్యాయుల సాక్షిగా ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులందరితో కలిసి ఒక మొక్కను వారి ఇంటి ఆవరణలో ఒక మొక్క నాటుతారని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పిల్లలు వన మహోత్సవం మీద వ్యాసాలు రాసి చిత్రాలు గీసి పాఠశాల ఆవరణ నోటీసు బోర్డులను అందంగా అమర్చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రతి సంవత్సరం ఇదే విధంగా బాల బాలికలు అందరు వన మహోత్సవ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని వర్షాలు సరైన సమయాల్లో కురిసేటట్టు ప్రకృతిని ఆహ్లాదంగా తయారు చేయాలని వివరించారు. అదే విధంగా ఉపాధ్యాయులు, యాజమాన్యం రకరకాల మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడే విధంగా నినాదాలను చేస్తూ విద్యార్థులకు వన మహోత్సవ విశిష్టతను తెలియజేశారు. పాఠశాల మొత్తం ఆకు పచ్చ రంగులో ఎంతో అద్భుతంగా తయారైంది. దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేశారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

## మెడికల్ అకాడమి, ట్యూషన్ పాయింట్లకు అనుమతి లేదు

### ఇంటర్ విద్యార్థులు అకాడమీలలో అడ్మిషన్లుపొందితే కళాశాలపై చర్యలు తప్పవు

### జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె.రవిబాబు

ఖమ్మం, ఆగస్టు 8, ప్రభాతవార్త:



ఖమ్మంజిల్లాలో మెడికల్ అకాడమీలకు ట్యూషన్ పాయింట్లకు తెలంగాణ బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ హైద్రాబాద్ వారు ఇంటర్మీడియట్ ప్రవేశాలకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని, ఇంటర్మీడియట్ చేరాలనుకునే విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు తెలంగాణ బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ హైద్రాబాద్ నుండి అనుమతులు పొందిన జూనియర్ కళాశాలలోనే అడ్మిషన్ పొందాలని డీఐఈవో కె.రవిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 అకాడమిక్ ఇయర్‌లో అనుమతులు పొందిన జూనియర్ కళాశాల వివరాలు టిజిబిఐఈ.సిజిజి.గౌట్.ఇన్ వెబ్‌సైట్‌లో పొందుపర్చారని, ఏ విద్యార్థి అయినా జూనియర్ కళాశాలలో అడ్మిషన్ పొంది, అకాడమీ, ట్యూషన్ పాయింట్‌లలో క్లాసులకు అటెండ్ అయినట్టు మా దృష్టికి వస్తే అడ్మిషన్ చేసిన జూనియర్ కళాశాలల మేనేజ్‌మెంట్ మీద శాఖ పరమైన చర్యలు తప్పవని డీఐఈవో కె.రవిబాబు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమ గానకోకిల పురస్కారం కోసం దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం కల్చరల్, ఆగస్టు 8, ప్రభాతవార్త:

తమ పాటలతో ప్రజలను చైతన్యపర్చిన ఉద్యమగాయకులకు ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ సంస్థ తరపున సత్కరించనున్నట్లు నిర్వహణ కమిటీ కన్వీనర్ కోమాకుల సీతారాములు, కో కన్వీనర్ కొమిరె సాకీ అరుణోదయ నిర్మల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన గాయకులను ఉత్తర తెలంగాణ ఉద్యమ గాన కోకిల పురస్కారం, ప్రశంసాపత్రం ప్రధానం చేస్తూ ఘనంగా సన్మానం చేస్తామని తెలిపారు. అర్హులైన గాయనీ, గాయకులు ఈనెల 12వ తేదిలోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

**– ఈ పురస్కారంకి అర్హతలు –**

ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన వారై ఉండాలి. సమాజాన్ని తమ పాటలతో ప్రభావితం చేసిన వారై ఉండాలి.వివిధ సామాజిక సమస్యలపై పాటలు పాడినవారు కలిగి ఉండాలి. దరఖాస్తుదారులు ప్రొగ్రాంలకు సంబంధించిన పేపర్ క్లిప్పింగ్స్,ఫోటోలు, సర్టిఫికేట్లు 8374793374, 9908804755 నెంబర్లకి వాట్సాప్ ద్వారా పంపించవలెను. పురస్కారం ఎంపికలో కమిటీదే నిర్ణయం. దీనికి ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు లేదు. కళాకారులను గౌరవించడమే మా లక్ష్యం. దరఖాస్తు చేసుకోవాల్సిన చివరి తేది.12.08.2024 సాయంత్రం 6.00వరకు, కార్యక్రమం నిర్వహించు తేది.18.08.24న ఉండును. ఖమ్మం పట్టణంలోనే అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం ఉంటుంది.

## 51వ డివిజన్‌లో స్వచ్ఛదనం పచ్చదనం

### కార్పొరేటర్ శీలంశెట్టి రమావీరభద్రం

కార్పొరేషన్, ఆగస్టు 8, ప్రభాతవార్త:

నగరంలో 51వ డివిజన్‌లో డివిజన్ కార్పొరేటర్ శీలంశెట్టి రమావీరభద్రం ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు.బుర్హాన్‌పురం ప్రభుత్వ పాఠశాల యందు విద్యార్థులకు డెంగీ, మలేరియా తదితర విష జ్వరాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఈ విష జ్వరాల నుండి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించటం జరిగింది. అదే విధంగా వీధి కుక్కలా బారిన పడకుండా తగు జాగ్రత్తల గురించి కూడా అవగాహన కల్పించారు. ఈ



కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ శీలంశెట్టి రమావీరభద్రం, ప్రత్యేక అధికారి శివకృష్ణ, డివిజన్ జవాన్, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, ఆశ వర్కర్స్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొనటం జరిగింది.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బోనాల జాతర

ఖమ్మం కల్చరల్, ఆగస్టు 8, ప్రభాతవార్త:

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శ్రావణమాసం మొదటి గురువారం నాడు ముత్యాలమ్మ బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. శ్రీ గణేష్ బోనాలనిలయం వద్ద గల శ్రీ వినాయక మందిరం దగ్గర నుండి విశ్వ హిందూ పరిషత్ మహిళా విభాగం వారు 108 కళాశాలతో బోనాలు ఎత్తుకొని డప్పు వాయిద్యాలతో మేళ తాళాలతో నృత్యాలు చేసుకుంటూ గవర్నమెంట్ హాస్పటల్, జమ్మి బండ, పాకబండ బజార్ మీదుగా ముత్యాలమ్మ గుడికి చేరుకొని బోనాలు కళాశాలతో పాటు అమ్మవారికి శారీ,జాకెట్ ముక్క, గాజులు, పూలు సమర్పించారు. ఈ శోభా యాత్రలో దాదాపుగా 500 మంది మహిళలు పాల్గొని విజయవంతం చేశారు. దేశంలో హిందూ ధర్మం కోసం హిందూ ఐక్యత కోసం విశ్వ హిందూ పరిషత్ పలు విధాలుగా దైవ కార్యక్రమాలు భజనలు,పూజలు చేస్తూ,



బోనాల జాతర ద్వారా ధర్మం కోసం చేసే కార్యక్రమంలో ఖమ్మం జిల్లాలో మొట్ట మొదట గురువారం బోనాల జాతరను చేయడం ఆనందకరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్పి జిల్లా అధ్యక్షులు బోనాల రామకృష్ణ, కార్య దర్శి బొడ్డు కృష్ణ, విభాగ కార్యదర్శి బాలాజీ, కోశాధికారి పసుమర్తి రవి, నగర అధ్యక్షుడు టివి రాజు, నగర కార్యదర్శి శ్రీనివాస్, చాల మల వెంకటేశ్వర్లు, సహకార్యదర్శి వెంపటి శ్యాంప్రసాద్, కూచిపూడి లక్ష్మినారాయణ, మాతృశక్తి అధ్యక్షరాలు కనగంటి నాగమణి, విశ్వహిందూపరిషత్ మహిళా కార్యకర్తలు కొల్ల అరుణ, కూచిపూడి భానుమతి, నాగండ్ల నాగ మణి, రుద్ర పద్మావతి, సరస్వతి, అనూష, సోని, విజయ, నున్న కృష్ణప్రియ, భవాని చౌదరి, వసంతలక్ష్మి, కల్పన, జానకి, ఉమా, ఆమని, విజయలక్ష్మి, సునీత, అనిత పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్నికల్లో గెలిపించండి

### పాలేరు బరిలో అంబటి ఈశ్వర్

ఖమ్మం రూరల్, ఆగస్టు 8, ప్రభాతవార్త:



తెలంగాణ యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా బరిలో నిలిచిన తనను గెలిపించాలని ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన అంబటి ఈశ్వర్ పిలుపునిచ్చారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ జిల్లా యువజన కాంగ్రెస్ ఆదేశాల మేరకు పాలేరు నియోజకవర్గం నుండి అధ్యక్షుడుగా పోటీ చేస్తున్న తనకు ఎన్నికల్లో అత్యధిక ఓట్లు వేసి ఆదరించాలని పేర్కొన్నారు. ఈనెల 5వ తేది నుంచి సెప్టెంబర్ 5వ తేది వరకు జరగనున్న గ్రామ మండలాల నియోజకవర్గ పరిధిలోని యువజన సంఘం ఓటర్లను ఆకర్షిస్తూ తన వంతు ప్రచారం నిర్వహిస్తూ కలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన యువజన కాంగ్రెస్ యువతీ, యువకులు ఎన్నికల్లో తనకు ఓటు హక్కు వినియోగించి గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఆధారపడి ఉందని సూచించారు. తాను నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం ప్రతి మండలం సందర్శించి యువజన సంఘం ఓటర్లలో ఆకర్షిస్తూ పాలేరు నియోజకవర్గ అధ్యక్షుడిగా తనని ఎన్నుకుంటారని ఎన్నుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో గెలుపొందిన అనంతరం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు యువజన నాయకులకు ప్రజలకు అందే విధంగా తన వంతు కృషి చేస్తానని నమ్ముకున్న తనను మీ ఆశయాలకు అనుగుణంగా నిత్యం ప్రజల్లో ఉంటూ పనిచేస్తానని స్పష్టం చేశారు.




## సింగరేణి రిటైర్ట్ కార్మికులకు రేషన్‌కార్డులు ఇవ్వాలి

**- మణుగూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ ధర్నా**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 8 :*



సింగరేణి రిటైర్డ్ కార్మికులకు, అర్హత ఉన్న ప్రతిఒక్కరికి తెల్ల రేషన్‌కార్డులు, ఫించన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం రిటైర్డ్ కార్మికులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ రాఘవరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల, పట్టణ సీపీఐ కార్యదర్శులు జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, జీవీ, సర్వర్, సీతారాములు, సంపత్, ఆంజేయులు, నారాయణ, కనకయ్య, గౌసుద్ధీన్, రాములు, ఇక్బాల్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకొండాపురంలో హెల్త్‌క్యాంపు




*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 8 :*

మణుగూరు మండలంలోని కొత్తకొండాపురం గ్రామంలో గురువారం సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా వైద్యవిభాగం ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. ఈ హెల్త్‌క్యాంపులో డాక్టర్ ఇన్నయ్య గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది నందిని, రూప, మారేశ్వరరావు, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కొమరంభీమ్ విగ్రహానికి మెట్ల ఏర్పాటుపట్ల హర్షం

**- మణుగూరు ఆదివాసీ జేఏసీ నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 8 :*

మణుగూరు అంబేద్కర్ సెంటర్‌నందు కొమరంభీమ్ విగ్రహానికి సింగరేణి సంస్థ యాజమాన్యం మెట్లు ఏర్పాటు చేయడంపట్ల మణుగూరు ఆదివాసీ జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం వారు మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. గత నెల 11న కొమరంభీమ్ విగ్రహానికి మెట్లు ఏర్పాటుచేయాలని మణుగూరు ఏరియా సింగరేణి జీఎంను కోరినవెంటనే మెట్లు ఏర్పాటుచేయడం సంతోషంగా ఉందన్నారు. మణుగూరు ఏరియా సింగరేణి జీఎం దుర్గం రామచందర్, ఏజీఎం(సివిల్) దనసరి వెంకటేశ్వర్లు, ఏరియా వర్క్‌షాప్ ఇంజనీరు మధుబాబుల ఆధ్వర్యంలో మెట్లు ఏర్పాటుచేసినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



## రాష్ట్ర అథ్లెటిక్స్‌లో బంగారు పతకం సాధించిన మండల విద్యార్థిని

*అశ్వాపురం,ఆగస్టు08,ప్రభాతవార్త.*



రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో బుధవారం జరిగిన అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌లో భాగంగా జావెలిన్ త్రో ఈవెంట్‌లో అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని అఫ్రీన్ 16సంవత్సరాల విభాగంలో బంగారు పతకం సాధించింది. గురువారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్స్‌పాల్ శేషుబాబు ఆధ్వర్యంలో సిబ్బంది అఫ్రీన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్స్‌పాల్ మాట్లాడుతూ అఫ్రీన్ క్రీడల్లో మరిన్ని పథకాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కళాశాల అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలంలో ముమ్మరంగా స్వచ్ఛదనం-పరిశుభ్రత కార్యక్రమాలు

*అశ్వాపురం,ఆగస్టు08,ప్రభాతవార్త.*



మండలంలో స్వచ్ఛదనం–పరిశుభ్రత కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గురువారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ మండలంలో జరుగుతున్న స్వచ్ఛదనం–పరిశుభ్రత కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా మండల ప్రజా పరిషత్, తహశీల్దార్ కార్యాలయాల మైదానంలో మొక్కలు నాటారు. నీటి గుంటలలో గంబూషియా చేపలను వదిలారు. మురికినీటి గుంటలలో ఆయిల్‌బాల్స్‌ను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా వుంచాలని కార్యాలయాల సమీపంలోని పెద్దపెద్ద గుంతలను మట్టితో పూడ్చి వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వరప్రసాద్ మండల వైద్యాదికారిణి సంకీర్తన డిప్యూటీ తహశీల్దార్ రషీద్ ఆర్ఐ రాజేశ్వరరావు ఇజిఎస్ ఎపిఒ సీతారామయ్య టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిసెంట్లు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి నూతన సూపరింటెండెంట్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సూపరింటెండెంట్ ముక్కంటేశ్వరరావును గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు భజన సతీష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పూలబొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. వైద్యశాలలో పూర్తిస్థాయిలో వైద్యులు భర్తీ సరిపడా మందులు, రెగ్యులర్ వైద్యులు అందుబాటులో ఉండే విధంగా ఆపరేషన్ థియేటర్ పునఃరుద్ధరణ వంటి పలు అంశాలపై చర్చించారు. నియోజకవర్గ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్ళేందుకు తన వంతు సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్‌గా పోటీ చేస్తున్న ఎడమకంటి సుధాకర్‌రెడ్డి, యూత్ సభ్యులు శనగ కిషోర్, చిర్రా నాని, భద్ర, నరేష్, ప్రతాప్, రాజు, వాసు పాల్గొన్నారు.

## దోమల నివారణకు చర్యలు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::*



మండలంలోని పీహెచ్‌సీ ఎంపీ బంజర పరిధిలోని డా.ఎం.లక్ష్మీసాహితి ఆధ్వర్యంలో స్వచ్ఛధనం – పచ్చదనంలో భాగంగా దోమల వ్యాప్తిని నివారించేందుకు లక్ష్మీపురం గ్రామపంచాయతీ నందు లక్ష్మీపురం గ్రామం చివర గల గుంటల్లో, అదేవిధంగా క్రిష్ణసాగర్ జీపీలోని దేవయ్యగుంపు, బత్తులనగర్ గ్రామాల నందు గుంటలలో, కాలువలలో, మురుగునీటిలో



గంబూషియా చేపలను వదిలారు. అనంతరం లక్ష్మీపురం గ్రామంలో బీసీ గురుకులం హాస్టల్‌లో వైద్యశిభిరం ఏర్పాటు చేశారు. శిభిరంలో 92 మంది విద్యార్థులను పరీక్షించి ఇద్దరి రక్తపూతలను సేకరించారు. ఆరోగ్య సలహా, సూచనలు అందజేశారు. కార్యక్రమంలో సీహెచ్‌వో సోమ్లా, ఆయుష్ డా.బీ.జయ, హెచ్‌ఈవో రవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అలేటి కుటుంబ సభ్యులకు బియ్యం వితరణ

*కార్పొరేషన్, ఆగస్టు 8, ప్రభాతవార్త:*



నగరంలో 59వ డివిజన్ దానవాయిగూడెం గ్రామానికి చెందిన బ్రహ్మేష్ దశ దిన కర్మలకు చల్లా కృష్ణ గురువారం 50కేజీల బియ్యం కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగిసర్వ కొండలు, పల్లపు ఉపేందర్, బత్తుల ఉపేందర్, బండి అన్నమయ్య, నాగరాజురెడ్డి, ఉదారపు సురేష్, దుద్దెల సురేష్, ముత్యం కిరణ్, ఐతగాని రాఘవ, కొండె ఉదయ్‌కుమార్, వలేపు రాము, మద్దెల వంశీ, మద్దెల ప్రణయ్, తుమెట్ల సతీష్, జల్లి ఉపేందర్, బత్తుల బన్ని, మహేష్, బండి ఉపేందర్, గడిపల్లి రమేష్, ఐతనబోయిన గురుప్రసాద్, తెనే వెంకటేష్, నరేందర్, ఇస్త్రీ వెంకన్న, కేబుల్ శ్రీను, బండి శ్రీకాంత్, ఆరెంపల కార్తిక్, ముమ్మడి జనార్దన్, ముమ్మడి దినేష్, వలేపు ప్రవీణ్, కుర్రం వెంకటేష్, ఎస్‌కె.సాధిక్, ఎస్‌కె.బాబుస బొడ్డు పుల్లారావు, చల్లా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబాన్ని పరామర్శించిన మాజీసర్పంచ్ రవీందర్

*చిల్పూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త :*

మండలంలోని లింగంపల్లి గ్రామంలో గొడుగు నారాయణ మరణించగా ఈవిషయం తెలుసుకున్న మాజీసర్పంచ్ ఎదునూరి రవీందర్ ఆయన భౌతికకాయం సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.2వేలు ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాజు, బాలరాజు, రాజు, రజాక్, కొయ్యడ సత్తయ్య, కండ్లకొలు రాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మధిరరూరల్, ఆగస్టు 8, (ప్రభాతవార్త): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని మొక్కల పెంపకంపై అవగాహన కలిగి ఉండాలని మండల స్పెషలాఫీసర్ శ్రీనివాసరావు సూచించారు. గురువారం మండల పరిధిలోని మాటూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూస్తూ, పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నట్లయితే రోగాల బారీనపడకుండా చూసుకోవచ్చునని తెలిపారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో ఎటువంటి మొక్కలు నాటినా ఏపుగా పెరుగుతాయని, అందువలన విద్యార్థులందరూ పాఠశాలలతోపాటు ఇంటి వద్ద కూడా మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెరువల్లి శ్రీహరి, గ్రామ సెక్రటరీ వైవీకే.రెడ్డి, మాటూరుపేట పీహెచ్‌సీ సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశకార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



**మాటూరుపేట పీహెచ్‌సీలో స్వచ్ఛదనం-పచ్చదనం**

మండల పరిధిలోని మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ వీరబాబు ఆధ్వర్యంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. పీహెచ్‌సీ ఆవరణలో చెత్తాచెదారాన్ని, ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ పల్లెప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పిచ్చిమొక్కలను తొలగించి మంచి గాలినిచ్చే మొక్కలను ఇంటి పరిసరాల్లో పెంచుకోవాలని సూచించారు. ఇళ్ల పరిసరాల్లో డ్రమ్ములు, ప్లాస్టిక్ వస్తువులు, రోళ్లు, టైర్లు, కూలర్లు, పాత మట్టికుండల్లో ఉన్న నిల్వ నీటిని తొలగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద డాక్టర్ శ్రీనివాస్, వైద్యసిబ్బంది శరత్‌బాబు, సతీష్‌కుమార్, నిర్మల జ్యోతి, కిరణ్‌బాబు, వైద్యసిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం కృషితో మంజూరైన చెక్కులు పంపిణీ

ఎర్రుపాలెం, ఆగస్టు 8, ప్రభాతవార్త :



ఎర్రుపాలెం మండలంలో వివిధ గ్రామాలకు చెందిన 9మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన రూ. 3,70,000లు చెక్కులను ఆయా గ్రామాల నాయకులు సమక్షంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి చేతుల మీదుగా గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండారు నర్సింహారావు, నాయకులు అనుమోలు వెంకటకృష్ణారావు, షేక్ జానీభాషా, దేవరకొండ రాజీవ్‌గాంధీ, వేమిరెడ్డి అనురాధ, యరమల వెంకటరెడ్డి, వెన్నపూస కృష్ణారెడ్డి, లక్కిరెడ్డి పుల్లారెడ్డి, అవులూరి నాగిరెడ్డి, సిద్దారెడ్డి, వై నాగిరెడ్డి, బొగ్గుల చిట్టిరెడ్డి, నందిగం ప్రభాకర్, పి వెంకటేశ్వర్లు తదితర నాయకులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్దిదారులు మొలుగుమాడు గంటా సైదులు, ఇనగాలి వేమిరెడ్డి రామిరెడ్డి, ఇనగాలి బి షేక్ చాంద్, రామన్నపాలెం కొత్తపల్లి మరియమ్మ, మీనవోలు షేక్ కదిజా, రాజుల దేవరపాడు వేమిరెడ్డి వెంకటరెడ్డి, నారాయణపురం అంబటి పేరిరెడ్డి, నారాయణపురం పొట్లేటి జగన్మోహన్‌రెడ్డి, వెంకటాపురం అవులూరి రాజశేఖర్‌రెడ్డిలు చెక్కులను అందుకున్నారు.

## సీతారామ ప్రాజెక్టు కాలువలో పడి గొర్రెల కాపరి మృతి

### మృతదేహంతో కుటుంబీకుల ఆందోళన

ములకలపల్లి, ఆగస్టు 8 (ప్రభాతవార్త): ప్రమాదవశాత్తు సీతారామ ప్రాజెక్టు కాలువలో పడి గొర్రెల కాపరి మరణించిన సంఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని పూసుకగూడెం పంచాయతీ వడ్డిరామవరం గ్రామానికి చెందిన భూక్యా రాములు(57)తనకు గల గొర్రెలను మేపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే గ్రామ సమీపంలో గొర్రెలను మేపుతుండగా ప్రమాదవశాత్తు ఒక గొర్రె సీతారామ ప్రాజెక్టు కాలువలో పడింది. దానిని కాపాడేందుకు దిగిన రాములు కాలువలో ప్రమాదవశాత్తు పడి మరణించాడు. అనంతరం కాలువలో మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు. కుటుంబీకులు మృతదేహంతో సీతారామ ప్రాజెక్టు పంప్‌హౌజ్ వద్ద ఆందోళన చేశారు. తమకు నష్టపరిహారం ఇవ్వాలని, ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, రూ.20లక్షల నష్టపరిహారం ఇవ్వాలని ఆందోళన చేపట్టారు. అయితే అక్కడ అధికారులు ఎవరూ అందుబాటులో లేక పోవడంతో సంఘటనా స్థలానికి తహశీల్దార్ చేరుకొని బాధితులతో మాట్లాడారు. రేపు అధికారులతో మాట్లాడదామని తెలపగా బంధువులు మృతదేహంతో అక్కడి నుండి వెళ్లడం జరిగింది. అయితే ఈ విషయంపై మృతుడి కుమారుడు భూక్యా ఐలన్న ఫిర్యాదు మేరకు ఎస్ఐ కిన్నెర రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాల్వంచ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## 108 రోజుల దీక్షకు మద్దతు తెలిపిన ప్రెస్‌క్లబ్

ఆళ్ళపల్లి ఆగస్టు 08 (ప్రభాతవార్త):



మండల కేంద్రంలో జాకారం ఎం.పి.పి.ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాషా ఓల్డ్ పంచన్ స్కీం టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్‌లో ఎస్టీటీలకు ఓటు హక్కు కోసం 108 రోజుల పలహార దీక్షలో భాగంగా ప్రెస్ క్లబ్ సంపూర్ణ మద్దతుతెలిపామని అధ్యక్షుడు బిక్షం కార్యదర్శి శేఖర్ అన్నారు. గురువారం జాకారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాషాకు సంఘీబావం తెలిపి అనంతరం వారు మాట్లాడుతూ108 రోజుల దీక్ష న్యాయ సమ్మతమైనదని వారి డిమాడ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలని దీక్ష పూర్తయ్యేవరకు మా మద్దతూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయుల సంఘం తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ డిఎంహెచ్ఓ

### సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఆళ్లపల్లి ఆగస్టు 08 (ప్రభాతవార్త):



మండలకేంద్రంలో జిల్లా వైద్యధికారి భాస్కర్ నాయక్ గురువారం ఆకస్మిక తనిఖీలో భాగంగా మండస్తుగా అనంతోగు ఆశ్రమ పాఠశాలలో ప్రదానోపాధ్యాయులు బద్రమ్మ ఆధ్వర్యంలో విద్యార్దునుల ఆరోగ్య పట్ల వివరాలు సేకరించి విద్యార్దునులకు సీజనల్ వ్యాదుల పట్ల ఈ వర్షాకాలంలో వాతవరణంలో తేమ ఉంటుందని దానివలన బ్యాక్టీరియ వైరస్‌లు వృద్దిచెందుతాయని వ్యాదులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని విద్యార్దునులు దృష్టిలో ఉంచుకోని మీరు వాడుకునే వస్తువులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్దునులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాను తనిఖీ చేశారు ఈ సమయంలో వైద్యసిబ్బంది ఉంటునార లేదా వైద్యశాలకు వచ్చిన రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో మలేరియ టైఫ్యాడ్ డెంగ్యూ పరిక్షలు ఉన్నాయని వ్యాదిగ్రస్తులు ప్రవేటు దావకానలలోకి వెల్లకుండా డబ్బులు ఖర్చు చేయకుండా ప్రభుత్వవైద్యశాలకు వచ్చేవిదంగా చూడాలని వారన్నారు.డాక్టర్ రేవంత్‌ను సీజనల్ వ్యాధులు పట్ల గ్రామాలలో విషయాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో హల్త్ క్యాంపులు ఎర్పాటు చేసి సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండటంతో హర్షవ్యక్తం చేశారు. జిల్లా వైద్యదికారి బాస్కర్ నాయక్ గతంలో కూడా జిల్లా వైద్యదికారిగా పనిచేసినప్పుడు మండలకేంద్రంలో గోత్తి కోయల వద్దకు కాలినడకన వెళ్ళి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని హెల్త్ క్యాపులు ఎర్పాటు చేశామని ఆదివాసి గ్రామాలలో కూడ సీజనల్ వ్యాదుల సమయంలో వచ్చామని మండలంలో ఉన్న గ్రామాలపై అవగాహన ఉందని అన్నారు. వైద్యశాల ఆవరణంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో వైద్యదికారి రేవంత్ ఆధ్వర్యంలో జిల్లా వైద్యదికారి బాస్కర్ నాయక్ ఎంపిడీఓ దారవత్ శ్రీను ఎంపీఓ బత్తిన శ్రీనువాస్ చెట్లు నాటడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అదికారి ఎన్సీడి మధువరన్ వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం విజయవంతం చేయాలి

ములకలపల్లి, ఆగస్టు 8, (ప్రభాతవార్త):



ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి ఎం రమేష్ సూచించారు. గురువారం మండలంలోని రామచంద్రాపురంలో పర్యటించిన ఆయన పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, పంచాయతీ కార్యాలయం, హెల్త్ సెంటర్‌లను సందర్శించారు. అనంతరం గ్రామ పంచాయతీ నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ మొక్కలు విరివిగా పెంచాలని, ఇంకుడు గుంతలు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, మురుగు నీరు నిల్వలు లేకుండా చూడాలని, పారిశుద్ధ్యం ముమ్మరంగా జరపాలని పేర్కొన్నారు. ఈ క్రమంలో పలు సమస్యలపై ఆయనకు వినతిపత్రం అందజేశారు. పాఠశాల హెచ్ఎం రాథోడ్, కార్యదర్శి కార్తీక్, ఎంపిఓ లక్ష్మయ్య, విఓ సత్యవేణి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్‌లు, పంచాయతీ సిబ్బంది గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న తాటి

ములకలపల్లి, ఆగస్టు 8, (ప్రభాతవార్త): మండలంలోని నర్సాపురం గ్రామంలో జరిగిన దశదిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన బజ్జూరి చెన్నారావు తండ్రి వెంకటేశ్వరరావు యొక్క దశదిన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తాటి వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పామర్తి వెంకటేశ్వరావు, అడపా నాగేశ్వరావు, బజ్జూరి నాగేశ్వరరావు, బజ్జూరి కృష్ణ, బజ్జూరి చిన్న అబ్బాయి, వాడె శేషగిరి, పామర్తి చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత విద్య, వైద్యం పేదల దరిచేరాలి

కొత్తగూడెం, ఆగస్టు 8 - (ప్రభాతవార్త): ఉచిత విద్య, వైద్యం అందుబాటులోకి వచ్చినప్పుడే పేదలకు మేలు జరుగుతుందని, పాలకులు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కంటితుడుపు మాత్రమేనని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో 177 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.53.34 లక్షల విలువ చేసే చెక్కులను గురువారం పట్టణంలోని శేషగిరి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన అందజేశారు. విద్య, వైద్యం ప్రజలకు ప్రాథమిక హక్కు అని, వీటిని ఉచితంగా అందించాల్సిన బాధ్యత పాలకులపై ఉంటుందన్నారు. ప్రభుత్వ వైద్యశాలలు, విద్యాసంస్థల్లో సరైన సౌకర్యాలు, వసతులు లేని కారణంగానే పేద వర్గాలు కార్పోరేట్ సంస్థలను ఆశ్రయించి నష్టపోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, సలిగంటి శ్రీనివాస్, మండె వీరహన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*దమ్మపేట ,ఆగష్టు 8 (ప్రభాతవార్త) :*

ఏజెన్సీ గిరిజన గ్రామాలలోని పల్లె ప్రజలు సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా అప్రమత్తతో ఉండాలని పట్వారిగూడెం ప్రాథమిక వైద్యశాల వైద్యులు దివాకర్ సూచించారు. గురువారం ఆయన ప్రభాతవార్త తో మాట్లాడారు. ఏజెన్సీ లో ఉన్న గిరిజన గ్రామాలలో అత్యధిక శాతం ప్రజలు నిత్యం వ్యవసాయ పనులతో బిజి బిజీ గా ఉంటూ తమ ఆరోగ్యాలపై శ్రద్ధ చూపడం లేదన్నారు. దురదృష్టవశాత్తు ఏదేని జ్వరానికి లోనయినప్పుడు మాత్రమే వైద్యులను సంప్రదిస్తూ అనారోగ్య భారిన పడుతున్నారని ఆవేదన చెందారు. ముఖ్యంగా నివాసాల వద్ద పరసర ప్రాంతాలను దోమలు వ్యాప్తిచెందకుండా పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రతి ఒక్కరూ కనీస భాధ్యత వహించాలన్నారు. అలా కాకుండా ఉదయం లేవగానే ఎవరికి వారు తమ కుటుంభ సభ్యులతో కలిసి వ్యవసాయ పనులపై దృష్టి సారించి , పరిసరాలను అశ్రద్ధ చేస్తున్నారని దీంతో అపరిశుభ్రత వాతావరణం ఏర్పడి వర్షాకాలంలో దోమలు, క్రిమి కీటకాలు చేరే అవకాశాలను కల్పిస్తున్నారని తెలిపారు. వ్యవసాయానికి అవసరమైన పశువులను కూడా గృహనివాసాలకు దగ్గరలో ఉంచడం వలన పశువుల వ్యర్థాలకు,మూత్రవిసర్జనలకు కూడా దోమలు విపరీతంగా పెరిగే అవకాశాలు లేకపోలేదు అన్నారు. ప్రతి శుక్రవారం ప్రతి గ్రామంలో వైద్యశాల సిబ్బంధి చేత ప్రతి ఇంటికి తిరిగి ఖాళీ ప్రదేశాలలో, ఖాళీ పాత్రలలో వర్షపు నీరు నిల్వలు ఉండకుండా శుభ్రపరచుకోవాలని అవగాహనా కార్యక్రమాలను చేపడుతున్నట్లు వైద్యులు పేర్కొన్నారు. ఐనప్పటికీ గిరిజన ప్రజలు మాత్రం అట్టి విషయంలో జాగ్రత్తలు పాటించడం లేదన్నారు. అంతేగాక గాలి, వెలుతురు ధారాళంగా వచ్చే విధంగా నివాసాలను ఏర్పాటు చేసుకోవాలని, ఇప్పటికే పల్లెల్లో ఇదవరకు మాదిరిగా కాకుండా పక్కా భవనాలు నిర్మించుకున్నారని, వాటిలో కూడా పరిశుభ్రతను పెంపొందించుకోవాలన్నారు. ఏదైనా వ్యాధి సోకిన తర్వాత తీసుకోవాల్సిన మందులు కంటే , అట్టి వ్యాధులు అసలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించడం ఎంతో ఉత్తమమని అన్నారు. పల్లెల్లో పరిశుభ్రత పాటించడం పై ఎవరికి వారే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామసభలను ఏర్పాటు చేసుకొని తీర్మానాలు చేసుకుంటే ప్రతి ఒక్కరిలో ఆరోగ్యం పై చైతన్యం వచ్చే అవకాశం ఉందన్నారు.



నేటి రోజుల్లో వైద్యం అనేది చాలా ఖర్చుతో కూడుకున్నదని అటువంటి సందర్భంలో అమాయక గిరిజనులు వ్యాధుల భారిన పడితే ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించాలని , అలా కాకుండా ప్రైవేట్ వైద్యులను ఆశ్రయిస్తే చాలా ఖరీదైన వైద్యం తో నష్టపోతారని గుర్తు చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో అన్నిరకాల రక్త పరిక్ష నమూ నాలు అందుబాటులో ఉన్నా యని, దీర్ఘకాలిక లేదా గుండె , కిడ్నీ,లివర్, సంబంధిత మేజర్ వ్యాధు లకు అవసరమైన పరిక్షలను మాత్రమే పట్టణ కేంద్రాలకు పంపడం జరుగు తుందన్నారు. మిగతావి మలేరియా, టైఫాయిడ్, వంటి పరిక్షలకు స్థానికంగా ఉన్న ప్రభుత్వ వైద్యశాలలో అందు బాటులో ఉన్నాయన్నారు. రోగులు ఎవరైనా ఉదయం 9 గంటలనుండా సాయంత్రం 5గంటల లోపు వైద్యశాలలోనే అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు. వ్యాధి సోకిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలకంటే ముందుగానే జాగ్రత్తలు పాటించడం ప్రతి ఒక్కరికి అత్యంత అవసరమైనదని, పరిశుభ్రత పాటించి ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

## మత్తు పదార్థాలపై పోలీస్ ఫోకస్

### పేటలో ప్రత్యేక జాగీలాలతో తనిఖీలు

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 8, (ప్రభాతవార్త):*



మత్తు పదార్థాల నివారణపై పోలీస్ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో గురువారం అశ్వారావుపేటలో మత్తు పదార్థాల మీద ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ డాగ్స్ తో తనిఖీలు జరిపారు. అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పట్టణంలోని బస్టాండ్ ప్రాంగణం, ఇతర ప్రదేశాలలో పోలీసులు తనిఖీలు చేయించారు. అనంతరం పోలీసులు ఈ విషయంపై మాట్లాడుతూ మత్తుపదార్థాలు అమ్మినా, వినియోగించినా, సరఫరా చేసినా చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా అనుమానిత వ్యక్తులు ఉన్నా పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని సూచించారు.

## మత్తడి పోసిన

# రాంపురం పెద్దచెరువు

*చుంచుపల్లి, ఆగస్టు 8 - (ప్రభాతవార్త):*

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటలు, వాగులు పొంగి పొర్లుతున్నాయి. పెనగడప, రాంపురంలోని పెద్ద చెరువు మత్తడి పోస్తుంది. అదే విధంగా ఎర్ర చెరువు, చింతలచెరువు, కిష్టారం చెరువు నిండుకుండలా తలపిస్తున్నాయి. గత ప్రభుత్వం మిషన్ కాకతీయలో భాగంగా చెరువుల పూడికతీతను కార్యక్రమం చేపట్టడంతో చెరువులో నీరు సమృద్ధిగా ఉంది. రెండో పంటకు కూడా ఎలాంటి ఢోకా లేదని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### - కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్

*జూలూరుపాడు, ఆగస్టు 8 - (ప్రభాతవార్త):*



విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. డ్రగ్స్ నివారణ, సైబర్ నేరాలపై జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పర్చుకొని మంచిగా చదువుకొని లక్ష్యసాధన దిశగా ఉన్నత స్థానాలకు ఎదిగి తల్లిదండ్రులకు, సేమాజానికి మంచిపేరు తీసుకురావాలని అన్నారు. పాఠశాల దశలోనే విద్యార్థులు మంచి అలవాట్లను అలవర్చుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రాణా ప్రతాప్, హెచ్ఎం టి.లక్ష్మీ నరసయ్య, టీచర్లు ఆర్.శ్రీనివాసరావు, గురుమూర్తి, రామనాథం, ఉపాధ్యాయులు పాల్గొన్నా.రు.

## పాల్వంచ ఎస్సైలుగా

# సుమన్, సురేష్‌లు

*పాల్వంచ క్రైం, ఆగస్టు 8 - (ప్రభాతవార్త):*

జిల్లాలో ముగ్గురు ఎస్సైలను బదిలీ చేస్తూ ఎస్పీ రోహిత్‌రాజు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా పాల్వంచ పట్టణ ఎస్సైగా సీసీఎస్‌గా ఉన్న కే.సుమన్‌ను నియమించారు. అదే విధంగా అశ్వాపురం ఎస్సైగా ఉన్న బి. సురేష్‌ను పాల్వంచ రూరల్ ఎస్సైగా నియమించారు. అదే విధంగా పాల్వంచ రూరల్ ఎస్సైగా ఉన్న బి.శ్రీనివాస్‌ను భద్రాద్రి కొత్తగూడెం వీఆర్‌కు అటాచ్ చేశారు.








## న్యాయవాదులపై పోలీసుల దౌర్జన్యం హేయమైనది

*దమ్మపేట ,ఆగష్టు 8 (ప్రభాతవార్త) :*




జనగామలో న్యాయవాదులపై పోలీసులు చేసిన దాష్టికానికి నిరసనగా దమ్మపేట బార్ అసోసియేషన్ సభ్యులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షులు మారం సతీష్ కుమార్ మాట్లాడుతూ జన గామలో పోలీస్ అధికారి ఒకరు న్యాయవాద వృత్తిలో ఉన్న న్యాయ వాదిపై పరుషపదజాలంతో దూషిస్తూ దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. చట్టాన్ని కాపాడాల్సిన అధికారులే అట్టవృతిరేక కార్యక్రమాలు చేపడితే ప్రశ్నించే గొంతును న్యాయవాద వృత్తిలో ఉన్న సభ్యుడిపైన దాడి చేయడం ఎంతవరకు సమంజసం అంటూ ప్రశ్నించారు. ఈ నెల 5 వతేదీన జరిగిన ఘటన తెలంగాణ రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిందన్నారు. ఈ దాడికి పాల్పడిన పోలీస్ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు గౌరవ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ వారి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా గురు, శుక్రవారాలలో న్యాయవాదులు విధులు బహి ష్కరించి నిరసన తెలపాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా దమ్మపేటలో గురువారం కోర్టు కు న్యాయవాధులు హాజరుకాలేదన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు లక్కినేని నరేంద్ర బాబు, గొంది మురళీమోహన్, ముదువు వెంకట రమణా చారి, బాలరాజు, గద్దల అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉపకరణాలకై నిర్ధారణ పరీక్షలు

*అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 8, (ప్రభాతవార్త):*

మండల పరిధిలోని అన్ని యాజమాన్య పాఠశాలల ఆవాస ప్రాంతాల్లో గల దివ్యాంగ పిల్లలకు అవసరమైన ఉపకరణాలు అందజేయుటకు గాను ఈనెల 27న నిర్ధారణ పరీక్షలు జరగనున్నట్లు మండల విద్యాశాఖ అధికారిని కీసరి లక్ష్మి ఓ ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులకు అవసరమైనటువంటి ఉపకరణాలు అందజేయుటకు గాను రాష్ట్ర సమగ్ర శిక్ష రియు అలింకో వారి ఆధ్వర్యంలో దివ్యాంగ పిల్లలకు కొత్తగూడెంలో జరిగే నిర్ధారణ పరీక్షలకు తల్లిదండ్రులతో హాజరు కావాలని తెలిపారు. ఇందుకు గాను మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పిల్లలను గుర్తించా లన్నారు. నిర్ధారణ పరీక్షలు అనంతరం అవసరమైన వారికి వినికిడి యంత్రాలు, వీల్‌చైర్స్, చంక కర్రలు, ట్రై సైకిల్స్, రోలేటర్స్, బ్రెయిలీకిట్స్ అంద జేయడం జరుగుతుందని వివరాలకు 8247006269, 9603208851కు సంప్రదించాలని పేర్కొన్నారు.

## పారిశుద్ధ్య పనులు చేపట్టాలని వినతి

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 8 (ప్రభాతవార్త):*



మండల పరిధిలోని గుర్రాల చెరువు గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పంచా యతీ అధి కారికి గ్రామస్థులు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వినతిలో గ్రామస్థులు మాట్లాడుతూ పాలక వర్గం పదవీకాలం పూర్తయిన అనంతరం ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని అయితే వారు పంచాయతీలకు సరిగా రాకపోవడంతో పంచాయతీ కార్మికులు ఎప్పుడు వస్తున్నారో, ఏమిచేస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొందని అన్నారు. దీంతో గ్రామంలో పారిశుద్ధ్యం లోపించిందని, ఎటువంటి పారిశుద్ధ్య పనులు చేపట్టడం లేదని తెలిపారు. వర్షాలు పడి దోమలు విజృంభిస్తున్నా దోమల మందు పిచికారి చేయడం లేదని వాపోయారు. కావున మా పంచాయతీలో వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టి ప్రజారోగ్యం కాపాడాలని కోరారు. ఈ విషయంపై గుర్రాలచెరువు పంచాయతీ సెక్రటరీని వివరణ కోరగా పంచాయతీ కార్మికులతో పనులు చేపిస్తున్నామని అన్నారు.

# వ్యవసాయ రైతాంగ సదస్సును జయప్రదం చేయండి

**వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**వైరా, ఆగస్టు8,ప్రభాతవార్త:** వైరా నియోజకవర్గ కేంద్రంలో స్వాతంత్య్ర దినోత్సవం ఆగస్టు15న వనయవసాయ రైతాంగ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క వలువురు రాష్ట్ర మంత్రులు పాల్గొంటారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వైరా శాంతినగర్ సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగగ సభ స్థలాలను వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాలోతు రాందాస్‌నాయక్, పోలీస్ కమీషనర్ సునీల్‌దత్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రెవెన్యూ అధికారులు, ఏసిపి రెహామాన్ పరిశీలించారు. ఖమ్మం జిల్లాలో నిర్మాణం చేపట్టిన సీతారామ ప్రాజెక్ట్ పంప్‌హౌస్‌లను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతాంగ సంక్షేమ పథకాలపై రుణమాఫీ సంబరాలు జరుపుతామని పేర్కొన్నారు. రైతు సదస్సులో శాఖలవారీగా స్టాల్స్ ఏర్పాటు చేస్తామని, ఈ రైతాంగ సభ రాష్ట్రంలో చారిత్రాత్మకంగా నిలుస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలను అన్ని ప్రాంతాలకు అందించేందుకు సీతారామ ప్రాజెక్ట్ నిర్మించామని ఆగస్టు15న ప్రాజెక్ట్ కెనాల్ ద్వారా గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌లోకి అనుసంధానం చేస్తామని, ఒకవైపు కృష్ణా జలాలు, ఒకవైపు గోదావరి జలాలు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అందడం ఈ ప్రాంత రైతాంగానికి అదృష్టం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఉమ్మడి ఖమ్మం జిల్లాపై ఎంతో అభిమానం ఉందని అన్నారు. జిల్లాను అన్ని రంగాల్లో సిఎం సహకారంతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. రైతు సదస్సును ఈ ప్రాంత రైతులంతా విజయవంతం చేయాలని తెలిపారు.




## కోదండ రామాలయంలో సామూహిక కుంకుమ పూజలు

**వైరా, ఆగస్టు8,ప్రభాతవార్త:** శ్రీకోదండ రామస్వామి దేవాలయంలో శ్రావణమాసం మొదటి శుక్రవారం ఉదయం 10గంటలకు వాసవి వనిత కిట్టి పార్టీ ఆధ్వర్యంలో మహిళలకు సామూహిక కుంకుమ పూజలు నిర్వహిస్తున్నామని వాసవి వనిత కిట్టి పార్టీ సభ్యులు కొదుమూరు భాగ్యలక్ష్మి, బొగ్గవరపు సునీత తెలిపారు. కుంకుమ పూజలు కావాల్సిన పూజ సామాగ్రిని వాసవి వనిత కిట్టి సభ్యులు అందిస్తారని తెలిపారు. కావున సామూహిక కుంకుమ పూజల కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలిపారు.

## మంత్రి పొంగులేటి ప్రయాణంలో అపశృతి అప్రమత్తమైన సిబ్బంది



**వైరా, ఆగస్టు8,ప్రభాతవార్త:** మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రయాణించే వాహనానికి గురువారం ఉదయం వైరాకు సమీపంలోని జాతీయ ప్రధాన రహదారిపై పంచర్ అయింది ఖమ్మంలో తన నివాస గృహం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి మండలంలోని ప్రగడవరం గ్రామంలో ప్రైవేటు కార్యక్రమానికి హాజరయ్యేందుకు మంత్రి పొంగులేటి బయల్దేరారు. అయితే వైరాలోనే హైలెవెల్ వంతెన దిగిన తర్వాత జాతీయ ప్రధాన రహదారిపై పొంగులేటి ప్రయాణిస్తున్న ల్యాండ్ క్రూజర్ వాహనం వెనుక భాగంలోని ఎడమ టైరు పంచర్‌కు గురైంది. డ్రైవర్ అప్రమత్తమై కారును వెంటనే నిలిపివేశాడు. దీంతో పొంగులేటి కాన్వాయ్ జాతీయ రహదారిపై కొంతసేపు నిలిచిపోయింది. అనంతరం స్పేర్ వెహికిల్‌లో అక్కడి నుండి పొంగులేటి ప్రగడవరం వెళ్లారు.

# జామల నాయక్‌ను పరామర్శించిన నాయకులు

**కారేపలి, ఆగస్టు 8, ప్రభాతవార్త:** సింగరేణి మండలం కోమట్లగూడెం మాజీ ఎంపీటీసీ భూక్యా సోనీ భర్త సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్యా జామల నాయక్‌కు ఇటీవల గుండెపోటు రావడంతో చికిత్స అనంతరం తన స్వగ్రామమైన గాదేపాడు తీసుకొచ్చారు. సమాచారం తెలుసుకున్న వివిధ పార్టీల నేతలు గురువారం జామల నాయక్‌ను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. జామల నాయక్‌తో మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్, ఇన్‌కం ట్యాక్స్ కమిషనర్ లావుడ్యా జీవన్‌లాల్ ఫోన్‌లో మాట్లాడి ఆరోగ్యం ఏలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బత్తుల శ్రీనివాసరావు, అడప పుల్లారావు, అజ్మీర వీరన్న, మాజీ సర్పంచ్ భూక్యా రంగారావు, నాయకులు మదబోయిన సత్యనారాయణ, మేకల చిన్న నారాయణ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రాలలో కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు

**కారేపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ నెల 5 నుండి ప్రారంభమైన తల్లిపాల వారోత్సవాల విశిష్టతను గురించి ఆయా అంగన్వాడీ కేంద్రాలలో తల్లులకు గురువారం వివరించారు. ఈ సందర్భంగా గేట్ కారేపల్లి సెక్టార్ పరిధిలోని సూపర్‌వైజర్ దేవేంద్ర ఆధ్వర్యంలో పలు కేంద్రాలలో వారోత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నారు. 6 నెలలు వచ్చే వరకు చిన్నారులకు తల్లిపాలు తాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పంచాయితీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

**యూనియన్ నేతలు**

**కారేపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త:** గ్రామ పంచాయితీ సిబ్బంది సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని పంచాయితీ వర్కర్స్ యూనియన్ నేతలు గురువారం పేర్కొన్నారు. సింగరేణి ఎంపీడీవో కార్యాలయం ముందు ఒకరోజు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు మాట్లాడుతూ... గ్రామ పంచాయితీలకు విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేశారని అన్నారు. చాలీచాలని వేతనాలతో ఎన్నో ఏళ్ళ నుండి విధులు నిర్వహిస్తున్నామని, కనీసం భార్య పిల్లలను పోషించుకోవడానికి కూడా ఇబ్బందులు పడుతూ మా పిల్లలను చదివించుకునేందుకు ఆర్థికంగా స్తోమత లేక చదివించుకోలేక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని అన్నారు. పొద్దున లేచినప్పటి నుండి గ్రామంలో చెత్తా చెదారం, మురికి నీరు ఇండ్లలో నుండి వస్తున్న వేస్టేజ్ ఎన్నో రకాలైనటువంటి ఊడ్చి ఎత్తిపోస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో కూడా మేము పాల్గొని విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే ఇచ్చి పంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, వేతనాలు ప్రభుత్వమే చెల్లించే విధంగా తక్షణమే బడ్జెట్ కేటాయించాలన్నారు. మల్టీ పర్పస్ విధానం 51 జీవోను రద్దు చేసి 60జీవోను అమలు చేసి విధి నిర్వహణలో ప్రమాదవశాత్తులో మరణిస్తే రూ. 10లక్షలు ఇన్సూరెన్స్ ప్రభుత్వమే కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎస్‌కె హుస్సేన్, కొమరయ్య, నాగేశ్వరరావు, ఏ గౌతమ్, జి శ్రీను, హేమచంద్, ఏ ఉమా, ఎస్‌కె సుల్తాన్‌బేగం, రాధాబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షానికి కురుస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల

**గదుల పై స్లాబ్ పెచ్చులు ఊడిన వైనం**

**మరమ్మత్తుల దృష్ట్యా ఎమ్మెల్యేకు ప్రిన్సిపాల్ వినతి**

**సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే**

**కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి**






**కారేపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటులో నిధుల కేటాయింపు జరగకపోవడంతో నేడు కళ్ళాశాలల పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. ప్రభుత్వ కళాశాలలో చదివినందుకు విద్యార్థులు ఆసక్తి కనపరుస్తున్న మౌలిక వసతుల కల్పన విషయంలో నిధులు కేటాయింపులు జరగకపోవడం కళాశాలల పురోగతికి అడ్డంకిగా మారింది. కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సంబంధించి 8గదులలో వర్షపు నీరు కురవడంతో పాటు క్లాస్ రూమ్స్‌లో ఎప్పుడూ స్లాబ్ పై పెచ్చులు ఊడి పడతాయో... తెలియని పరిస్థితి నెలకొంది. ఇటీవలే ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన విజయకుమారి ఈ విషయమై అధికారులకు విన్నవించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి..... ఇంటర్మీడియట్ విద్యకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల గదుల పై స్లాబ్ పెచ్చులు ఊడి ప్రమాదానికి సిద్ధంగా ఉంది. గత 2రోజులుగా కురిసిన భారీ వర్షాలకు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ గదిలో పై స్లాబ్ పెచ్చులు ఊడి కూలిపోవడానికి సిద్ధంగా ఉంది. అంతే గాక మెట్ల పైన రేకులు పూర్తిగా పగిలిపోవడంతో వర్షపు నీరు గదుల్లోకి చేరుతుంది. ప్రిన్సిపల్ రూమ్ ఎదురుగా వరండాలో పై స్లాబ్ నుండి విద్యుత్ బల్బుగుండా వర్షపు నీరు వస్తుండడంతో ఆ నీరు అంతా గదుల్లోకి ప్రవహిస్తుంది. 4 దశాబ్దాల విద్యా చరిత్రకు నిలువుటద్దంలా నిలిచిన ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నిధులు కేటాయించాలని కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి కోరారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.... 1982వ సంవత్సరంలో ప్రారంభించిన నేటికి తరగని విలువలతో ఇంటర్మీడియట్ విద్యకు కళాశాల కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఇలాంటి కళాశాలకు మర్మత్తులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వర్షం వస్తే పై స్లాబ్ లీకేజ్ వల్ల నీరు గదిలోకి చేరుతుందని, ఒక మెకానికల్ ఇంజనీరింగ్ గది మాత్రమే కాకుండా చాలా రూములు ఇదే విధమైన పరిస్థితి నెలకొందని అన్నారు. దీంతో విద్యార్థులకు అసౌకర్యంగా ఉందని, వీటిని బాగు చేసే నిమిత్తం ఉన్నతాధికారులకు తెలపడంతో పూర్తి ఎస్టిమేషన్ నివేదికను అందజేస్తామని అన్నారు. ఈ విషయంపై వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్‌ను కలవడంతో సానుకూలంగా స్పందించారని అన్నారు. ఎమ్మెల్యే ప్రత్యేక నిదులతో కాలేజీ మరమ్మత్తులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని ప్రిన్సిపాల్ విజయకుమారి తెలిపారు.

## ఋణమాఫీ చెక్కులు పంపిణి

కల్లూరు, ఆగస్టు 08, ప్రభాతవార్త

మండల పరిధిలోని కొర్లగూడెం సొసైటి చైర్మన్ కీసర వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఋణమాఫీ అయిన రైతులకు సుమారు రూ. 50 లక్షలు



విలువ చేసే చెక్కులను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం మాజీ ఎంపిటిసి అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, సొసైటి వైస్ ప్రెసిడెంట్ సిద్ద, సొసైటీ డైరెక్టర్లు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఒక్క రోజు సమ్మెలో గ్రామ పంచాయితీ సిబ్బంది

కల్లూరు, ఆగస్టు 08, ప్రభాతవార్త

గ్రామ పంచాయితీ రాష్ట్ర జేఏసి కమిటి జేఏసి పిలుపు మేరకు గురువారం కల్లూరు మండల గ్రామ పంచాయితీ సిబ్బంది ఒక్క రోజు



సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరుల పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై విద్యార్ధులకు అవగాహన

కల్లూరు, ఆగస్టు 08, ప్రభాతవార్త

ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కల్లూరు మండల పరిధిలోని పాఠశాలల్లో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ పాఠశాల విద్యార్ధులకు టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియా,



వాంతులు, వీరోచనాలు, చికెన్ గునియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని, దోమలు కుట్టకుండా చూసుకోవాలని, వ్యాధులు ప్రబలిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థానికంగా ఉన్న ఆరోగ్య ఉప కేంద్రంలోకి చికిత్స నిమిత్తం వెళ్ళాలని, మంగళ, శుక్రవారాలలో ఫ్రైడే కార్యక్రమాన్ని తప్పనిసరిగా పాటించాలని కోరారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే సేవించాలని కోరారు. మండల పరిధిలోని చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెద్దకోరుకొండి, చిన్న కోరుకొండి, చెన్నూరు, కల్లూరు ఆరోగ్య ఉప కేంద్రాలలో ఈ అవగాహన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలలో పర్యవేక్షకులు శ్రీకర్, రామారావు, ఆరోగ్య కార్యకర్తలు స్వరూపారాణి, గ్రామ కార్యదర్శి మౌనిక, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ, పాఠశాల ఉపాధ్యాయులు, కార్యదర్శులు, ఐకెపి పీఓలు పాల్గొన్నారు.



## ముర్రుపాలల్లో రోగ నిరోధక శక్తి ఉంటుంది

### తల్లిపాల వారోత్సవాల్లో పివో కనకదుర్గ

సత్తుపల్లి, ఆగస్టు 08,ప్రభాతవార్త:

బిడ్డ పుట్టగానే ముర్రుపాలు పట్టించాలని, తల్లి ముర్రుపాలల్లో రోగ నిరోధక శక్తి ఉంటుందని సతుపల్లి ప్రాజెక్టు అధికారి ఎన్ . కనకదుర్గ అన్నారు. గురువారం తల్లిపాల వారోత్స వాలలో భాగంగా సత్తుపల్లి



మండలం, గంగారం ఐసిడిఎస్ సెక్టార్ పరిధిలోని గంగారం వడ్డెర బజార్ లోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్స వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన పీవో కనకదుర్గ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంట వ్యవధిలోనే తల్లి ముర్రుపాలు తాగిస్తే భవిష్యత్‌లో ఆ శిశువుకు రోగ నిరోధక శక్తిని కలిగి ఉంటుందని అన్నారు. రోగ నిరోధక శక్తి కలిగి ఉండటమే కాకుండా భవిష్యత్‌లో ఎలాంటి వ్యాధులు సంక్రమించకుండా ఉపయోగపడతాయని ఆమె వివరించారు. ఈ సందర్భంగా కేంద్రంలో పలువురికి శ్రీమంతాలు చేయడం జరిగింది. గర్భిణీ స్త్రీలకు ఈ సందర్భంగా ముర్రు పాల యొక్క ఆవశ్యకతను పీవో కనకదుర్గ వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్ వైజర్ గంగాజలం, బాలింతలు, గర్భిణులు, చిన్నారులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముమ్మరంగా క్రీడలు

కొత్తగూడెం లీగల్, ఆగస్టు 8 - ప్రభాతవార్త:

స్వాతంత్ర్య దినోత్స వాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం బార్ అసోసియేసన్ ఆధ్వర్యంలో ఘనంగా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బార్ కార్యదర్శి దూదిపాల రవికుమార్ ఈ మేరకు



వివరాలు వెల్లడించారు. అందులో భాగంగా నేడు న్యాయవాదులు కాన్ఫరెన్స్ హాల్‌లో పాటల పోటీలు నిర్వహించారు. చాలా మంది న్యాయవాదులు న్యాయశాఖ సిబ్బంది పోటీలో పాల్గొని అందరినీ అలరించారు. జిల్లా జడ్జి పాటిల్ వసంత్ పాల్గొని తన మధుర స్వరంతో చక్కటి హిందీ గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రరమంలో జడ్జిలు గొల్లపూడి భానుమతి, సుచరిత, సాయిశ్రీ, శివనాయక్, బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణలు పాల్గొన్నారు.

## న్యాయవాదుల విధుల బహిష్కరణ

కొత్తగూడెం లీగల్, ఆగస్టు 8 - ప్రభాతవార్త:

జనగాం బార్ అసోసియేషన్‌లో న్యాయవాదుల దంపతులపై పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ వారి పిలుపు మేరకు కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో నేడు, రేపు విధులు బహిష్కరిస్తూ జిల్లా కోర్టు భవనం ఎదుట నిరసన తెలియజేశారు. పోలీసులు దాడి చేయడం హేయమైన చర్య అని, పోలీసులపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తోట మల్లేశ్వరరావు, ఎంఎస్ఆర్ రవిచంద్ర, డి. రవికుమార్, సాధిక్‌పాషా, ప్రవీణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.







## సూపర్ మార్కెట్‌ను సందర్శించిన మట్టా దయానంద్

కల్లూరు, ఆగస్టు 08, ప్రభాతవార్త

కల్లూరు పట్టణంలోని మెయిన్‌రోడ్డులో నూతనంగా ప్రారంభం అయిన



వైష్ణవి సూపర్ మార్కెట్‌ను గురువారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా మేనేజర్ రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

## అటవీ రక్షణ, ప్లాస్టిక్ వాడకం నిషేదంపై వ్యాసరచన పోటీలు

పెనుబల్లి, ఆగస్టు 08, ప్రభాతవార్త

స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వియం. బంజర హైస్కూల్‌లో విద్యార్ధులకు గురువారం అటవీ శాఖ



ఆధ్వర్యంలో అటవీ రక్షణ మరియు ప్లాస్టిక్ వాడకం నిషేదంపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్ధులకు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జి. ఉమా బహుమతులు, సర్టిఫికేట్లు అందజేశారు. అడవులలో రక్షణలో అందరూ భాగస్వామ్యులు కావాలన్నారు. అనంతరం క్లీన్ అండ్ గ్రీన్‌లో పిచ్చి మొక్కలను చెత్తను తీసి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు రామారావు, రవి, ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ ఇ. ఉమా, డివైఆర్వో పి.సురేష్‌కుమార్, ఎఫ్ఎస్ఓ కాలు, ఎఫ్‌బిఓ ప్రసాద లింగం, అరుణ, కిషోర్ లావణ్య, మస్తాన్‌రావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో పర్యటించిన సీడీఎంఎప డైరెక్టర్ వీపీ గౌతమ్

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 8 - ప్రభాతవార్త:

మున్సిపల్ శాఖ సీడీఎంఏ డైరెక్టర్ వీపీ గౌతమ్ కొత్తగూడెం మున్సిపాలిటీని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌తో కలిసి 13వ వార్డులో చేపడుతున్న పలు కార్యక్రమాలను పరిశీలించారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వార్డులో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కౌన్సిలర్ వనచర్ల విమల వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విద్యాచందన, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్‌స్వామిలు పాల్గొన్నారు.



# విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకే పొలంబాట

**-విద్యుత్‌శాఖ ఖమ్మం రూరల్ డిఈ నాగేశ్వరరావువెల్లడి**
**-ముజ్జుగూడెంలోవిద్యుత్‌శాఖ పొలంబాట విజయవంతం**



*నేలకొండపల్లి, ఆగస్టు 8 (ప్రభాతవార్త):* విద్యుత్ సరఫరాలో నెలకొన్న సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించేందుకు గాను విద్యుత్ అధికారులు, సిబ్బంది పొలంబాట కార్యక్రమంను చేపట్టినట్లు విద్యుత్‌శాఖ ఖమ్మం రూరల్ డిఈ సిహెచ్.నాగేశ్వరరావు వెల్లడించారు. టిజిఎన్‌పిడిసిఎల్ సిఎండి ఆదేశాల మేరకు విద్యుత్ అధికారులు, సిబ్బంది రైతులతో కల్సి గురువారం విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది ముజ్జుగూడెం గ్రామం నందు విద్యుత్‌శాఖ-పొలంబాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. పొలాలలో వంగిన స్తంభాలను సరి చేయడం, విరిగిన లేదా ప్రమాదకరంగా ఉన్న స్తంభాలను మార్చడం, విద్యుత్ వైర్లు క్రిందకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్న లూజు లైన్‌లను సరిచేయడం వంటి పనులను విద్యుత్ అధికారులు, సిబ్బంది నిర్వహించారు. విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు, ప్రమాదాలు జరగకుండా వారు నివారణ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా డిఈ సిహెచ్.నాగేశ్వరరావు మాట్లాడుతూ నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తామని, రైతులు భద్రతా సూత్రాలతో పాటు విద్యుత్ పొదుపు చర్యలు చేపట్టాలని ఆయన చెప్పారు. రైతులు తమ మోటార్‌ల దగ్గర తగిన కెపాసిటి కల్గిన కెపాసిటర్లను వాడాలని ఆయన చెప్పారు. అలాగే, వ్యవసాయ మోటార్ దగ్గర కెపాసిటర్‌ను అమర్చి రైతులకు ప్రయోగాత్మకంగా విద్యుత్‌శాఖ అధికారులు ప్రదర్శించి చూపడమే కాక దాని వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. పొలాల వద్ద మోటార్‌లకు కెపాసిటర్లను అమర్చుకునేందుకు రైతులు ముందుకు వచ్చారని ఆయన చెప్పారు. విద్యుత్‌శాఖ వారు చేపట్టిన విద్యుత్‌శాఖ -పొలంబాట కార్యక్రమం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ కూసుమంచి డిఈ బి.కోక్యానాయక్, నేలకొండపల్లి సెక్షన్ ఏఈ కే.రామారావు, విద్యుత్ సిబ్బంది, 20మంది రైతులు పాల్గొన్నారు.




## 'హర్ ఘర్ తిరంగ' కార్యక్రమంను జయప్రదం చేయండి



*నేలకొండపల్లి, ఆగస్టు 8 (ప్రభాతవార్త):* ఈ నెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు బిజెపి పార్టీ చేపట్టిన హర్ ఘర్ తిరంగ కార్యక్రమంను జయప్రదం చేయాలని నేలకొండపల్లి మండల బిజెపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. గురువారం నేలకొండపల్లి నందు విలేకరులతో పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ జాతి ఐక్యత, సమగ్రత పట్ల నిబద్ధతతో గత కొన్నేళ్ళుగా దేశ ప్రజలు అందరితో పాటు బిజెపి పార్టీ కార్యకర్తలు దేశ వ్యాప్తంగా వివిధ కార్యక్రమాల ద్వారా 'హర్ ఘర్ తిరంగ - తిరంగ యాత్ర'ను ఉత్సాహంగా జరుపుకుంటున్నారని ఆయన చెప్పారు. ఈ నెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జరుగనున్న హర్ ఘర్ తిరంగలో పెద్దలు, పిల్లలను భాగస్వామ్యులను చేసి వారిలో దేశభక్తి, జాతీయ సమైఖ్యత భావాన్ని పెంపొందించాలని, ఇందు కోసం బిజెపి కార్యకర్తలు ప్రతి ఇంటిని సందర్శించి చైతన్యం కల్గించాలని ఆయన చెప్పారు. అలాగే, 14వ తేదీన విభజన గాయాల స్మారక దినంను జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 15వ తేదీన ప్రతి మండలలో, బూత్ స్థాయిలో జరిగే జండా వందన కార్యక్రమంలో ప్రతి బిజెపి కార్యకర్త తప్పని సరిగా పాల్గొనాలని ఆయన చెప్పారు. స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలకు, స్మారక చిహ్నాల చుట్టూ పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని, అమరవీరుల స్మారక చిహ్నాలు, విగ్రహాల వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించాలని ఆయన కోరారు.

# సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

**-పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ వెల్లడి**



*నేలకొండపల్లి, ఆగస్టు 8 (ప్రభాతవార్త):* వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రభలేందుకు అవకాశం ఉన్నందున విద్యార్థులు తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని నేలకొండపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్ వెల్లడించారు. విద్యార్థినీ,విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ఆయన చెప్పారు. గురువారం నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల, చెరువుమాధారం సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్ నందు హెల్త్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి చిన్నచిన్న రుగ్మతలు ఉన్న వారికి ఉచితంగా మందులను పంపిణీ చేసారు. విద్యార్థులకు ఏమైనా ఆరోగ్యపరమైన సమస్యలు వస్తే వెంటనే నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులకు సమాచారం తెలియజేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పిహెచ్‌సి డాక్టర్ నిరోషా, గురుకుల బాలికల ప్రిన్సిపాల్ ఎం.పద్మావతి, స్టాఫ్‌నర్సు దివ్య, ఇతర వైద్య సిబ్బంది, హెచ్ఇవోలు చంద్రశేఖరరావు, వీరన్న, పిహెచ్ఎన్ తిరుమలమ్మ, సూపర్‌వైజర్ విజయకుమారి, ఏఎన్ఎం రాణి, ఆశాకార్యకర్త కళావతి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకురాలు రాయల సీతమ్మ మృతి



*నేలకొండపల్లి, ఆగస్టు 8 (ప్రభాతవార్త):* నాచేపల్లి గ్రామంకు చెందిన సిపిఎం పార్టీ నాయకురాలు రాయల సీతమ్మ (85) గురువారం అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలు సీతమ్మకు కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి మృతురాలు సీతమ్మ భౌతికకాయంను సందర్శించి ఎర్రజండా కప్పి పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలు సీతమ్మ కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, పొన్నం శివరాజు, గుత్తా లక్ష్మీనర్సయ్య, మందడి కోదండరామారావు, సామాల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజుకు చేరిన దివ్యాంగుల నిరసనదీక్షలు



*నేలకొండపల్లి, ఆగస్టు 8 (ప్రభాతవార్త):* దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని కించపర్చే విధంగా అనుచిత వ్యాఖ్యానాలు చేసిన ఐఎఎస్ అధికారిణి స్మితసబర్వాల్ వెంటనే దివ్యాంగులకు క్షమాపణలు చెప్పాలని తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటి (టిడిజేఏసి) ఆధ్వర్యంలో దివ్యాంగులు నేలకొండపల్లి లోని పిఎస్ ఆర్ సెంటర్ నందు చేపట్టిన నిరసన దీక్షలు గురువారం నాటికి రెండవ రోజుకు చేరింది. దివ్యాంగుల రిజర్వేషన్‌ల పై అనుచిత వ్యాఖ్యానాలు చేసిన స్మితసబర్వాల్ పై కఠిన చర్యలు చేపట్టాలని, దివ్యాంగుల హక్కుల చట్టంను అన్ని పోలీసు స్టేషన్‌లలో అమలు చేసే విధంగా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని దివ్యాంగులు నినాదాలు చేస్తూ డిమాండ్ చేసారు. ఈ నిరసన దీక్షల శిబిరంను నేలకొండపల్లి మండల సిపిఎం నాయకుడు, మాజీ ఎంపిపి రచ్చ నర్సింహరావు, సిపిఎం నాయకుడు పొట్ల భాస్కరరావు, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కమిటి అధ్యక్షుడు ఎస్‌కే.రహమతుల్లా, ఉపాధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి రాంబాబు తదితరులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ నిరసన దీక్షా శిబిరంలో దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటి గౌరవాధ్యక్షుడు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, గౌరవ సలహదారులు జింగిపల్లి శ్రీనివాస్, అధ్యక్షుడు పివి చలమయ్య, ప్రధాన కార్యదర్శి బిక్షం, బాకి రామకృష్ణ, ప్రసాదు, వై.రామారావు, స్వామి, రాము, నాగరాజు, టి.పుల్లయ్య, మందపల్లి రవికుమార్, వెంకన్న, రమేష్, బాలయ్య, ఎస్‌కే.హుస్సేన్, కోటేశ్వరరావు, ఏసు, తిరపమ్మ, పి.పుల్లయ్య, కొరివి వీరన్న, చందు, శ్రీనివాస్, నిర్మలకుమారి, చిత్రా నాగరాజు, పద్మ, గోపి పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల ధర్నా ఆందోళన



*నేలకొండపల్లి, ఆగస్టు 8 (ప్రభాతవార్త):* గ్రామ పంచాయతీ కార్మికులకు గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు అనుబంధ గ్రామ పంచాయతీ కార్మిక సంఘాల రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపు మేరకు సఫాయి బందు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని గురువారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ కార్మికులు ధర్నా ఆందోళన నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేసారు. అనంతరం, నేలకొండపల్లి ఎంపిడివోకు వారు వినతిపత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం నాయకులు తుల్లా బాబు, నాగరాజు, వెంకటేశ్వర్లు, అనిత, శ్రీను, వీరబాబు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

**కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం**



*కామేపల్లి, ఆగస్టు 8 (ప్రభాతవార్త):* రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుందని కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం,వైఎస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు,మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య,మాజీ ఎంపిపి మాలోత్ సరిరాంనాయక్ అన్నారు.కామేపల్లి ప్రాథమిక సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో 392 మంది రైతులకు రూ.కోటి 8లక్షల చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ సొసైటీ పరిధిలో తొలివిడత లక్షలోపు 934 మందికి రూ.2.43 కోట్లు,రెండవ విడతలో లక్షన్నరలోపు 405 మందికి రూ.కోటి 16లక్షలు మొత్తం 1339 మంది రైతులకు రూ.13.39కోట్ల రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు. అన్నదాతల అభివృద్ధి,సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ప్రభుత్వం ఏర్పడ్డ అనతి కాలంలోనే రూ.2లక్షలు రుణమాఫీ చేసేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు.అభివృద్ధి ప్రభుత్వానికి అన్నదాతలు అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఇవో గాదె నాగయ్య, ఏవో బి.తారాదేవి,ఏఇవో బి.శ్రీకన్య,డైరెక్టర్లు దేవేండ్ల యాదగిరి,భట్టు పెంట్యా,సకినాల శ్రీను,వీ రయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సింహరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ,రైతులు,సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముంపులోనే పర్ణశాలలోని.. నారచీరల ప్రదేశం





-ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో నీటిలో మునిగిఉన్న సీతమ్మవారి నారచీరల ప్రదేశం

-గత నెల రోజులుగా ఆ ప్రదేశాన్ని తిలకించకుండానే వెనుతిరుగుతున్న భక్తులు

-పర్ణశాలలో లభోధిభోమంటున్న చిరువ్యాపారస్తులు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయానికి అనుబంధంగా ఉన్న దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో సీతమ్మవారి నారచీరల ప్రదేశం గత నెల రోజులుగా నీటిలో మునిగి ఉంది. పర్ణశాలకు వచ్చే భక్తులు సీతమ్మవారి నారచీరల ప్రదేశంలో అనేక పురాణ ఘట్టాలను తిలకించకుండానే అసంతృప్తితో వెనుతిరుగుతున్నారు. నారచీరల ప్రదేశం వద్ద చిరు వ్యాపారం చేసుకుని జీవిస్తున్న వ్యాపారస్తులు తమ వ్యాపారాలు సాగక తెచ్చిన అప్పులు కట్ట లేక లభోధిభోమంటున్నారు. గత నెలరోజులుగా భారీ వర్షాలు, వరదలతో సీతమ్మవారి నారచీరల ప్రదేశం నీటమునిగింది. సీతవాగు ఉధృతంగా ప్రవహించడంతో నారచీరల ప్రదేశం వద్ద సీతమ్మవారి విగ్రహం రాముని రాతిసింహాసనం, నారచీరల ప్రదేశం, అక్కడ ఉన్న వామన గుంతలు, సూర్పనక చెట్టు ప్రదేశం పూర్తిగా నీటిలో మునిగిపోయింది. ఆ ప్రదేశం పక్కనే ఉన్న దుకాణ సముదాయాల్లో కూడా సీతవాగు నీరు చేరడంతో దుకాణదారులు షాపులను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతానికి వెళ్ళారు. ఇదిలా ఉండగా … ఎంతో సుదూర ప్రాంతాల నుంచి పర్ణశాల పుణ్యక్షేత్రానికి శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనానికై వచ్చిన భక్తులకు సీతమ్మవారి ప్రదేశంలోని పురాణ గాథల్లో తెలిపిన విధంగా ఉన్న ఆనవాళ్ళను చూడడానికి ఎంతో ఆసక్తితో ఆ ప్రదేశానికి వచ్చి ఆ ప్రదేశం నీటిలో మునిగి ఉండడంతో అసంతృప్తితో వెను తిరుగుతున్నారు. సీతమ్మవారి నారచీరల ప్రదేశం వద్ద లక్షలాది రూపాయలతో గైడ్ వేలంపాటను దక్కించుకున్న గుత్తేదారులు ఆదాయం రాక అప్పుల పాలు అవుతున్నామని వాపోతున్నారు. వర్షాకాలం మూడు నెలలు తీవ్రనష్టాలను చవి చూడాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. అలాగే పర్ణశాల గుడి పరిసర ప్రాంతాల్లో కూడా పలు దుకాణాలు వర్షాలు, వరదలకు మూసి వేశారు. ఇటీవల సంబవించిన గోదావరి వరదలు పర్ణశాల గ్రామం చుట్టుముట్టడంతో పర్ణశాల వెళ్ళే ప్రధాన రహదారి పైకి వరద నీరు చేరింది. దీంతో పర్ణశాల గ్రామంలోకి ఆ సమయంలో వెళ్ళేందుకు సంబంధాలు తెగిపోయాయి. ఏది ఏమైనా వర్షాకాలం మూడు నెలలు పర్ణశాలలోని వ్యాపారస్తులు గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్నామని ప్రభాతవార్త ముందు వాపోయారు.



# ప్రతి వారం డ్రైడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

పిల్లలందరూ పచ్చదనం పరిశుభ్రంపై అవగాహన కలిగి ఉండాలి

ముఖ్య అతిధులుగా పాల్గొన్న సిడిఎంఏ, మున్సిపల్ కమిషనర్, మేయర్




**కార్పొరేషన్, ఆగస్టు 8, ప్రభాతవార్త:**
స్వచ్ఛతను పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం సిడిఎంఏ విపిగౌతమ్‌తో కలిసి మున్సిపల్ కమీషనర్, మేయర్ ఎస్ఆర్‌బిజిఎన్ఆర్‌లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బడి పిల్లలతో మాట్లాడుతూ పిల్లలందరూ పచ్చదనం పరిశుభ్రం మీద అవగాహన కలిగి ఉండాలని అంతే తమ ఇంటి పరిసరాల్లో ఎటువంటి చెత్త చెదారం లేకుండా ఉంచుకునేలా వారి తల్లిదండ్రులకు అర్థమయ్యేలా చెప్పాలని వారు సూచించారు. ఇంటి ప్రదేశాల్లో నీరు ఆగకుండా చూసుకోవాలని ఒక వేళ నీరు ఆగిన యెడల వాటిని వారంలో రెండు రోజులు డ్రైడే ఫ్రైడే కార్యక్రమం వారే నిర్వహించుకొని గాబుల్లో కుండల్లో కూలర్లలో పాతబకెట్లో, గాబుల్లో ప్లాస్టిక్ డబ్బాల్లో గుంటల్లో ఇంటి డాబాపైన ఆగినటువంటి నీతిని తొలగించుకొని పొడిగా ఉండేలా చూసుకోవాలని చెప్పడం జరిగింది. అనంతరం మెప్మా సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి వారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమం చేపట్టాలని డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నామమాత్రంగా చేయకుండా ఖచ్చితంగా అమలు చేసి ప్రజలందరూ అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం డంపింగ్ యార్డుని సందర్శించి అక్కడ జరుగుతున్న బయోమైనింగ్ పరిశీలించి 264వేల మెట్రిక్ టన్నుల లెగిసి వేస్ట్‌ను ఇప్పటివరకు 85000 మైనింగ్ చేసి ఉన్నారని గమనించి మిగిలింది కూడా త్వరగా పూర్తి చేయవల్సిందిగా ఆదేశించడం జరిగింది. బయోమని చేసిన తర్వాత వెలువడే ఆర్డిఎఫ్‌ను పూర్తిగా డంపింగ్ యార్డు నుంచి తొలగించారని గమనించి ఇదే విధంగా బయో సాహిల్ ఇన్నత్‌ను కూడా త్వరగా చేయాలని ఆదేశించారు. అప్పుడే డంపింగ్ యార్డులోకి వస్తున్నటువంటి తడి చెత్త పొడి చెత్త ఆటోని తనిఖీ చేసి ఖమ్మం నగరం నుంచి సేకరించి ఆటోలన్నీ తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని అలా సేకరించడం వల్ల తడి చెత్త పొడి చెత్తని వేరువేరుగా చేయడం వల్ల ఉపయోగాలను అక్కడ ఉన్నటువంటి ఆటో డ్రైవర్లకు ట్రాక్టర్ డ్రైవర్లకు వివరించడం జరిగింది. అనంతరం కేఎంసి ఆఫీస్‌స్టాప్‌తో మీటింగ్ నిర్వహించి అన్ని సెక్షన్‌లో జరిగే పనులను పర్యవేక్షించారు. ఇందులో రెవిన్యూ కలెక్షన్, టౌన్ ప్లానింగ్‌కు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకుని హరితహారంను త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ అభిషేక్ అగస్త్య, మేయర్ పునుకొల్లు నీరజ, అసిస్టెంట్ కమీషనర్ సంపత్‌కుమార్, మున్సిపల్ సిబ్బంది మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



## గిరిజనుల ఆచారాలను గిరిజన విద్యార్థిని, విద్యార్థులు తెలుసుకోవాలి

-ఐటిడిఏ పీవో బి.రాహుల్

**భద్రాచలం, ప్రభాతవార్త :**
ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని గిరిజన సంక్షేమ ఆశ్రమ, వసతి గృహాలు, గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు సంస్కృతి, సాంప్రదాయాలు గిరిజనుల ఆచార వ్యవహారాలు, పండుగల యొక్క ప్రాముఖ్యతల గురించి వారిలో దాగి ఉన్న ప్రతిభను, సృజనాత్మకతను వెలికి తీయడానికి వ్యాసరచన, వకృత్వ పోటీలను నిర్వహించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ అన్నారు. గురువారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవంను పురస్కరించిన గిరిజన భవనంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార్య వ్యవహారాలు వారు జరుపుకునే పండుగల గురించి, వారి యొక్క మేధాశక్తిని పెంపొందించుకోవడానికి ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీలు, ఉపన్యా పోటీల కార్యక్రమంలో ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ .. నేటి తరానికి గిరిజనులు జరుపుకునే ముఖ్యమైన స్థానిక పండుగల ప్రాముఖ్యతను గురించి, జరుపుకునే విధానం గురించి వ్యాసరచన, అలాగే ప్రస్తుత ఆదివాసీ జీవన విధానం ప్రాముఖ్యత, నేటి ఆధునిక ప్రపంచంలో కలిసి ముందుకు వెళ్ళడానికి తీసుకోవాల్సి న పద్ధతులపై, సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు పండుగల ప్రాముఖ్యతను గిరిజన విద్యార్థిని, విద్యార్థులు తెలుసుకుని రాబోయే తరానికి తెలియజేయడానికి ఈ పోటీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. చదువుతో పాటు మన సంస్కృతికు సంబంధించిన విషయాలు తప్పనిసరిగా తెలుసుకోవాలని, పదిమందిలో మన ఆచార వ్యవహారాలు స్టేజ్ ఫియర్ లేకుండా ప్రసంగించాలని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులపై చదువుల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్ళినప్పుడు తప్పనిసరిగా మన సంస్కృతి గురించి అక్కడి ప్రజలకు తెలియజేయాలని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్న సూత్రాన్ని తప్పకుండా అనుసరించి సంస్కృతిని మరువకుడా దానిని ప్రాచుర్యంలోకి తేవాలని, విద్యార్థిని, విద్యార్థులకు సూచించారు. జరిగిన పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థిని, విద్యార్థులకుప్రతి అంశానికి ముగ్గురిని ఎంపిక చేసి వారికిబహుమతులు అందించడం జరుగుతుందని, గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకుని మిగతా విద్యార్థిని, విద్యార్థులు తప్పనిసరిగా వారిలోని సృజనాత్మకతను బయట పెట్టుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్, డిడి ట్రైబల్‌వెల్ఫేర్ మణెమ్మ, ఏసీఎంవో రమణయ్య, హెచ్‌ఎంలు భద్రయ్య, బుచ్చి రాములు, నాగమణి, సరోజిని, సుభద్ర, కృష్ణయ్య, రాధా, భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం - పచ్చదనం యజ్ఞంలా సాగాలి

-ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోండి

-అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా నిర్వహించి పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. గురువారం బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఆయన ఆధ్వరనంయలో స్వచ్ఛధనం, పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గ్రామాలలో పరిశుభ్రతతో మెలిగితే ప్రజలు రోగాల భారిన పడరని, వర్షాకాలం జాగ్రత్తలు తీసుకోకపోతే విషజ్వరాలు సోకే ప్రమాదం ఉందన్నారు. గ్రామాల్లో మొక్కలు పెంచడం వల్ల సహజంగానే ప్రకృతి నుంచి వరప్రసాదంగా అందరం ఉచితంగా స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను పొందవచ్చాన్నారు. మొక్కలు పెంచడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని ఒమక్కలను నాటాలని సూచించారు. అదే విధంగా వర్షపు నీటిని ఒడిసి పట్టేలా ప్రత ఒక్కరూ ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇళ్ళు, గ్రామం, స్వచ్ఛంగా పచ్చగా ఉండాలని తెలిపారు. అనంతరం ఎన్‌హెచ్‌కే మహిళలతో సమావేశం నిర్వహించారు. అదేవిధంగా గ్రామంలో నీటి నిల్వ ప్రదేశాలలో ఆయిల్‌బాల్స్ వేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముజాహిద్, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరెడ్డి ఎంపీడీవో జములారెడ్డి, ఎంపీవో సునీల్‌కుమార్, ఐకేపీ ఏపీఎం నాగార్జున, పంచాయతీ కార్యదర్శి సమ్మయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.